


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

గురువారం 12-03-2026 పేజీలు : 16





## మున్సిపల్ బడ్జెట్‌ని సద్వినియోగం చేసుకొని పాలకవర్గం

# అభివృద్ధి చేయాలి

### బంజారాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది

### బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 11 : మున్సిపల్ బడ్జెట్ ను సద్వినియోగం చేసుకొని హుస్నాబాద్ పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పాలకవర్గం మరియు మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపాల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన బడ్జెట్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొన్నం సమక్షంలో 2026-2027 మున్సిపల్ బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. 2026-2027 హుస్నాబాద్ మున్సిపల్ వార్షిక బడ్జెట్ 21కోట్ల88 లక్షల రూపాయల అంచనా రాబడి కాగా 21 కోట్ల 88 లక్షల రూపాయల అంచనా వ్యయంతో మున్సిపల్ కౌన్సిల్లో ప్రవేశపెట్టగా మున్సిపల్ పాలకవర్గ సభ్యులు చేతులు పైకి ఎత్తి ఆమోదం తెలిపారు. అనంతరం మంత్రి మున్సిపల్ పాలకవర్గాన్ని ఉద్దేశిస్తూమాట్లాడుతూ వివిధ రకాలుగా మున్సిపాలిటీకి వచ్చే ఆదాయాన్ని సద్వినియోగం చేసుకొని పట్టణ ప్రజలకు మౌలిక వసతులు కల్పించి హుస్నాబాద్ పట్టణానికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ప్రజలకు గౌరవం పెరిగేలా మున్సిపల్ పాలకవర్గం మున్సిపల్

14 పేజీలో...

# మర్యాదపూర్వకంగా కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

కడప, మార్చి 11 (విజన్ ఆంధ్ర) కడప జిల్లాలో అనేక చోట్ల హైవే రోడ్స్ లేకపోవడంతో ప్రజలు తొందరగా గమ్యస్థానం చేరు కోవాలన్న, ప్రమాదాల బారి నుండి తప్పించుకోవాలన్నా జిల్లాలో అనేక చోట్ల సరైన రోడ్లు లేక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృశ్య కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి కేంద్ర రోడ్డు రవాణా మరియు హైవే శాఖ మంత్రి నితిన్ గడ్కారీని ఢిల్లీలోని తన కార్యాలయంలో కలిసి హైవే రోడ్లకు సంబంధించిన సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకుపోయారన్నారు



# రామవరం గ్రామంలో సౌర విద్యుత్ వెలుగులు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 11 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని రామవరం గ్రామంలో సోలార్ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన సందర్భంగా బుధవారం రోజున గ్రామ సర్పంచ్ బొమ్మ శ్రీశైలం ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ పాలకవర్గం రాష్ట్ర ప్రభుత్వానికి మరియు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి కలిసి కృతజ్ఞతలు తెలపారు. ఈ సందర్భంగా రామవరం గ్రామ సర్పంచ్ బొమ్మ శ్రీశైలం మాట్లాడుతూ రామవరం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన అన్ని ఇండ్ల పైన సోలార్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండలం ఇన్చార్జి పెద్ద ప్రవీణ్, రైతు ఆత్మ డివిజన్ చైర్మన్ జంగపల్లి ఐలయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ బుర్ర ప్రభాకర్, ఉప సర్పంచ్ లింగాల కనకయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంగ రాకేష్, ఎండి బషర్, మైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ క్షమాపణ చెప్పు ... రాజీనామా చేస్తా...



-- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

16 పేజీలో...

# ప్రభుత్వ సిటీ కళాశాల అధ్యాపకుడి అరుదైన ప్రతిభ

### ఘనంగా సన్మానించిన రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ వి. బాలకిస్టా రెడ్డి



విజన్ ఆంధ్ర (11)హైదరాబాద్ : ఒకే విద్యా సంవత్సరంలో పదహారు అంతర్జాతీయ పరిశోధన పత్రాల సంకలనం ఆవిష్కరణ ప్రభుత్వ సిటీ కళాశాల ఆటోనమస్, హైదరాబాద్లోని స్మార్ట్ నానో మెటీరియల్ రీసెర్చ్ లాబొరేటరీ (ఎస్ఎన్ఆర్ఎల్) అధిపతి, భౌతికశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పార్వతాలు కళాకొండ తన ప్రతిష్ఠాత్మక పరిశోధనా సంకలనాన్ని ఆవిష్కరించారు, ఈకార్యక్రమంలో పాల్గొన రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ వి.బాలకిస్టా రెడ్డి గ్రంథాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ. ఫ్రాంటియర్స్ ఇన్ నానో మెటీరియల్స్ ఎ కంపెండియం ఆఫ్ రీసెర్చ్ ఆర్టికల్స్ 2024-25 శీర్షికతో వెలువడిన ఈ సంకలనంలో, ఒకేవిద్యా సంవత్సరంలో ప్రచురితమైన పదహారు స్కోపస్ పరిశోధన పత్రాలు, ఎల్సెవియర్ స్ప్రింగర్ వంటి అంతర్జాతీయ జర్నల్స్ 7 క్యూ1, 9 క్యూ2 పత్రాలు రక్షణ రంగానికి సంబంధించి ఒక భారతీయ పేటెంట్ రెండు పుస్తకాల్లో అధ్యాయాలు ఈసంకలనంలో ఉన్నాయి అని, తెలంగాణలో నిలిచిన అంతర్జాతీయ పరిశోధకుడు

యూఎస్ఏలోని వోర్సెస్టర్ పాలిటెక్నిక్ ఇన్స్టిట్యూట్ (డబ్ల్యూపీఐ) నుండి పీహెచ్డీ, కార్నెగీ మెల్లన్ యూనివర్సిటీ (సీఎంయూ) లో పోస్ట్-డాక్టోరల్ పరిశోధన చేసిన డాక్టర్ కళాకొండ, ఐఐఎస్సీ బెంగళూరు, కెఎయుఎస్టి సౌదీ అరేబియాలలో కూడా పరిశోధన అనుభవం కలిగి ఉన్నారు, ప్రభుత్వ కళాశాలలోనే సేవలందిస్తూ ఆయన మార్గ దర్శకత్వంలో ఏడుగురు పీహెచ్డీ స్కాలర్లు పది, పీజీ ఐదుగురు, యూజీ విద్యార్థులు ఇంధనం నీటి శుద్ధి, క్యాన్సర్ చికిత్స, అంతరిక్ష సాంకేతికతపై

15 పేజీలో...

# పాత-కొత్త బస్టాండ్‌ల్లో మూత్రశాలలు లేక ప్రయాణికుల బాధలు

### ప్రజల అవసరాలు పట్టించుకోని అధికారులు...

### మూత్రశాల నిర్మాణం కు దాతలైన ముందుకు రావాలని వేడుకోలు

2 పేజీలో...



## విజన్ ఆంధ్ర దినపత్రిక క్యాలెండర్లను ఆవిష్కరించిన ఖానాపూర్ ఎమ్మెల్యే బోజ్జు పటేల్



ఉట్నూర్, మార్చి 11, విజన్ ఆంధ్ర: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్ విజన్ ఆంధ్ర దినపత్రిక క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను అనుక్షణం గుర్తించి ఉన్నతాధికారులకు అటుగా ప్రభుత్వానికి తెలిసేలా చేసి వారి నిత్య అభివృద్ధికి దోహదం చేసే పత్రికల పాత్ర అమూల్యమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో విజన్ ఆంధ్ర దినపత్రిక ఖానాపూర్ ఇంచార్జి జర్నలిస్ట్ అర్క సంతోష్ ఈ కార్యక్రమంలో ఆర్టీఏ మెంబర్ దూట రాజేశ్వర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు చంద్రయ్య, ఇక్బాల్, నావీజ వైస్ చైర్మన్ జైవంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోషకాలు కలిగిన ఆహారాన్ని అందించాలి

**- సర్పంచ్ జెట్ట కుమార్**

**- అంగన్వాడీ కేంద్రంని పరిశీలించిన సర్పంచ్**

నందిగామ:మార్చ్ 11(విజన్ ఆంధ్ర న్యూస్):అంగన్వాడీ విద్యార్థులకు పోషకాలు కలిగిన ఆహారాన్ని అందించాలని బండోనిగూడ జెట్ట కుమార్ అంగన్వాడీ టీచర్లకు సూచించారు. నందిగామ మండల పరిధిలోని బండోనిగూడ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ జెట్ట కుమార్ బుధవారం పరిశీలించి చిన్నారుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా చిన్నారులకు అందించే పోషక ఆహారాలపై చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ మెగావత్ రాము,గ్రామ కార్యదర్శి అనిల్ కుమార్,అంగన్వాడీ టీచర్లు,అంగన్వాడీ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



అందోల్ మార్చి11( విజన్ ఆంధ్ర ప్రతినిధి) మెదక్ జిల్లా అల్లాదుర్గం గ్రామంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఈకార్యక్రమంలో విద్యార్థినిలు ఉపాధ్యాయులుగా వ్యవహరించి చక్కని పాఠాలను తరగతి గదులలో బోధించారు. ఈకార్యక్రమంలో రిత్విక ప్రధానోపాధ్యాయులుగా రేవంతిక , కలెక్టర్ గా,మాన్యత , డి ఈ ఓ గా,నీతిక ఎంఈఓ గా మౌనిక ,పిఈటీగా వ్యవహరించారు.ఉత్తమ బోధన చేసిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, బేబీ, ప్రశాంతి టీచర్లు అభినందించి బహుమతి ప్రధానం చేసినారు.

# పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలు వెంటనే తగ్గించాలి

**తాటికొండ సీతయ్య, మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు**

తుంగతుర్తి మార్చ్ 11 ( విజన్ ఆంధ్ర ) : తుంగతుర్తి మండలం: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేద మరియు మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులకు గురయ్యే విధంగా గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్‌పై రూ.60, కమర్షియల్ సిలిండర్‌పై రూ.140 ధరలు పెంచడం అన్యాయమని, వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజల కోసం పని చేస్తామని, ఎలాంటి పన్నులు వేయమని, ధరలు పెంచమని చెప్పి మాయమాటలు చెప్పి మూడుసార్లు అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ప్రజలపై భారాలు మోపడం సరికాదన్నారు. పెరుగుతున్న ధరలతో ఇప్పటికే ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో గ్యాస్ ధరలను పెంచడం మరింత కష్టాలు తెచ్చిపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకపక్క రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయకపోవడంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇలాంటి సమయంలో గ్యాస్ ధరలు పెరగడం "మూలిగే నక్కపై తాటిపండు పడినట్లుగా" మారిందన్నారు.కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో ప్రజలు గుణపాఠం చెబుతారని తాటికొండ సీతయ్య హెచ్చరించారు.



# పాత--కొత్త బస్టాండ్‌ల్లో మూత్రశాలలు లేక ప్రయాణికుల బాధలు

**ప్రజల అవసరాలు పట్టించుకోని అధికారులు...**

**మూత్రశాల నిర్మాణం కు దాతలైన ముందుకు రావాలని వేడుకోలు**

మర్పల్లి మార్చ్ 11 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలో ప్రజలకు అత్యవసరమైన మూత్రశాలల సౌకర్యం లేకపోవడంతో మహిళలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రం నుంచి ప్రతిరోజూ ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, వందలాది మంది ప్రజలు, బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తుంటారు. బస్సుల కోసం పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ వద్ద నిరీక్షించే సమయంలో మూత్రశాలలు లేకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మంగళవారం సంత జరుగుతున్న సమయంలో వివిధ ప్రాంతాల నుండి సరుకులు, కూరగాయలు కొనుగోలు చేసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు వస్తుంటారు. వారికి కనీస సౌకర్యాలు అయిన మూత్రశాలలు లేకపోవడంతో తీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్కెట్లోని చిరు వ్యాపారులకు సైతం మూత్రశాల లేకపోవడంతో దూరంగా ఉన్న ప్రదేశాల కు వెళ్తున్నారు. మహిళలు దూర ప్రాంతాలకు వెళ్లే సమయంలో ఏదైనా ప్రమాదం జరుగుతుందని భయపడుతూ వెళ్తున్నారు.ముఖ్యంగా మహిళలు ఎటు వెళ్లాలో అర్థం కాక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. చిన్నపిల్లలు, వృద్ధులు కూడా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. తాగునీరు, మూత్రశాల వంటి కనీస వసతులు లేకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇక మండల కేంద్రంలోని కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా మూత్రశాలలు లేకపోవడంతో అక్కడ పనిచేసే మహిళా ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. అవసర సమయంలో దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మండల కేంద్రానికి రోజూ భారీగా ప్రజలు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ అధికారులు ఇప్పటికీ ఈ సమస్యపై దృష్టి సారించకపోవడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ ప్రాంతాల్లో అధికారులు లేదా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి మహిళలు, పురుషుల కోసం ప్రత్యేక మూత్రశాలలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా తక్షణమే ఈ సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# తప్పుడు సమాచారం పై కేసులు తప్పవు

**సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ లకు పోలీసుల హెచ్చరిక**

**గ్రూప్ అడ్మిన్లు బాధ్యతగా వ్యవహరించాలి: సీఐ జి.వెంకట్**

మర్పల్లి, మార్చ్ 11, (విజన్ ఆంధ్ర): సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా, ప్రజల్లో శాంతి భద్రతలు కాపాడేందుకు వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్ బుక్,మరియు ఇతర సోషల్ మీడియా గ్రూప్ అడ్మిన్‌లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. వెంకట్ సూచించారు. గ్రూప్ అడ్మిన్‌లు తప్పనిసరిగా పాటించాల్సిన కొన్ని మార్గదర్శకాలను బుధవారం ఓ ప్రకటన ద్వారా వెల్లడించారు.గ్రూప్‌లలో పంపే ప్రతి మెసేజ్, ఫోటో, వీడియో లేదా సమాచారాన్ని ముందుగా ధృవీకరించి మాత్రమే షేర్ చేయాలని తెలిపారు. ఫేక్ న్యూస్, రూమర్స్ లేదా నిర్ధారణ లేని సమాచారాన్ని గ్రూప్‌లలో పోస్ట్ చేయరాదని హెచ్చరించారు. మతం, కులం, రాజకీయాల ఆధారంగా ద్వేషాన్ని రెచ్చగొట్టే పోస్టులు, వీడియోలు లేదా సందేశాలు షేర్ చేయకూడదని సూచించారు.ఏ వ్యక్తి, సమాజం లేదా వర్గాన్ని అవమానించే విధంగా ఉన్న పోస్టులు పెట్టరాదని, అశ్లీల లేదా అసభ్యకరమైన ఫోటోలు, వీడియోలు గ్రూప్‌లలో పంపకుండా అడ్మిన్‌లు జాగ్రత్త పడాలని చెప్పారు. అలాగే దేశ భద్రతకు హాని కలిగించే లేదా ప్రభుత్వానికి వ్యతిరేకంగా తప్పుడు ప్రచారం చేసే పోస్టులు పెట్టకూడదని పేర్కొన్నారు.ప్రభుత్వ అధికారులు లేదా ప్రజాప్రతినిధులపై మార్ఫ్ చేసిన ఫోటోలు, ఎడిట్ చేసిన వీడియోల ద్వారా తప్పుడు ప్రచారం చేయడం చట్ట విరుద్ధమని తెలిపారు. గ్రూప్‌లో ఎవరైనా చట్ట విరుద్ధమైన సమాచారం పంపితే వెంటనే తొలగించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.గ్రూప్ సభ్యుల ద్వారా అనుమానాస్పద లేదా చట్ట విరుద్ధ కార్యకలాపాలకు సంబంధించిన సందేశాలు పంపకుండా అడ్మిన్‌లు పర్యవేక్షణ చేయాలని చెప్పారు. గ్రూప్‌లో జరిగే కార్యకలాపాలపై పూర్తి బాధ్యతతో అడ్మిన్‌లు వ్యవహరించాల్సి ఉంటుందని తెలిపారు. ఇతరులు చట్ట విరుద్ధమైన పోస్టులు పెట్టి వాటిని అడ్మిన్‌లు నిర్లక్ష్యం చేస్తే వారికి కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.పై సూచనలను ఉల్లంఘించి సోషల్ మీడియా ద్వారా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం, మత, కుల, రాజకీయ విద్వేషాన్ని రెచ్చగొట్టడం లేదా చట్ట విరుద్ధ కార్యకలాపాలకు ప్రోత్సహించడం జరిగితే సంబంధిత వ్యక్తులు మరియు గ్రూప్ అడ్మిన్‌లపై భారతీయ న్యాయ సంహిత, ఐటీ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. వెంకట్ హెచ్చరించారు.



## విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం ఇవ్వాలి

### మండల విద్యాధికారి రాములు దయాల్



అలంపూర్ మార్చి 11 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం పులికల్,రాజాపూర్ గ్రామాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని అయిజ మండల విద్యాధికారి (ఎంఈఓ) రాములు దయాల్ ఉపాధ్యాయులను ఆదేశించారు. ఆయన పులికల్, రాజాపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించిన ఆయన, మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శిగా చంద్రశేఖర్



కడప,మార్చి11 (విజన్ ఆంధ్ర) బిజెపి కడప జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శిగా ఎం.చంద్రశేఖర్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్, కడప జిల్లా బిజెపి అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు పుట్టిక వెంకటరమణ లకు ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు.అలాగే ఆంధ్రప్రదేశ్ బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ మాచునూరు హరికృష్ణ, ఓబులేసు, జిల్లా, రాష్ట్ర నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో బిజెపి బలోపేతానికి తన వంతుగా చాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరిని కలుపుకుని వెళ్లి పార్టీ అభ్యున్నతికి పాటుపడతానని తెలిపారు ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారధ్యంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ, ప్రపంచ నాలుగవ ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని చంద్రశేఖర్ కొనియాడారు

## 19వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

కొత్తపల్లి మర్చి 11, విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ 19వ డివిజన్ లోని మెయిన్ రోడ్ చౌరస్తా లోగల అథెర్ షోరూం పక్కన గల దారిలో 15లక్షల రూపాయల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు సిసి రోడ్ నిర్మాణం పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు డివిజన్ కార్పోరేటర్ సుధగోని మాధవి-కృష్ణ గౌడ్ లు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. 19వ డివిజన్లో అభివృద్ధి లో మొట్ట మొదటి పనులకు నగరపాలక సంస్థ మేయర్ గా ఎన్నికయినా తొలి సారి డివిజన్ కు విచ్చేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్ మరియు డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు లకు ఘన స్వాగతం పలికి శాలువా లతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు 19వ డివిజన్ కార్పోరేటర్ సుధగోని మాధవి-కృష్ణ గౌడ్ కాలనీ లోని ప్రధాన సమస్య అయినా మంచి నీటి గురించి అడగగా సంబధిత వాటర్ సప్లై డిఈ వెంకటేశ్వర్లు ను వెంటనే మంచి నీరు అందించాలని సూచించారు. డివిజన్ కు



మరిన్ని నిధులు సమాకూర్చి మీ పాలనలో మరింత అభివృద్ధి పరుచాలని కార్పోరేటర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల కార్పోరేటర్లు గుగ్గిళ్ల జయశ్రీ నాయకులు బిజెపి పార్టీ కార్పోరేటర్లు డివిజన్ ప్రజలు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాలతో వినూత్న ఉత్పత్తులు...

**- మహిళల ప్రతిభకు కలెక్టర్ అభినందన**

**-సృజనాత్మకతతో వ్యాపారాభివృద్ధి సాధించాలి**

**మహిళా సంఘాల స్టాల్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్**

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 11 మార్చి 2026: మహిళలు తమ ఆలోచనలకు సృజనాత్మకతను జోడిస్తూ ఆకర్షణీయమైన ఉత్పత్తులను రూపొందించి ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలో కార్యక్రమాల అమలుపై మున్సిపల్ కమిషనర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మెప్మా మహిళా సంఘాల ఆధ్వర్యంలో వ్యర్థ పదార్థాలను వినియోగించి తయారు చేసిన వివిధ రకాల ఆకర్షణీయమైన వస్తువులతో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్‌ను కలెక్టర్ పరిశీలించారు. మహిళలు తయారు చేసిన అలంకరణ వస్తువులు, గృహ వినియోగ వస్తువులు, హస్తకళా ఉత్పత్తుల గురించి వివరించారు. ప్రత్యేకంగా పాత టైర్లను వినియోగించి తయారు చేసిన పూల కుండీలు కలెక్టర్‌ను ఆకట్టుకున్నాయి. రంగురంగులుగా అలంకరించిన ఈ కుండీలు పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంటి పరిసరాలను అందంగా తీర్చిదిద్దేలా ఉన్నాయని పేర్కొంటూ మహిళలను అభినందించారు. వ్యర్థ పదార్థాలను పునర్వినియోగం చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు మహిళలకు అదనపు ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

ఇలాంటి కార్యక్రమాలు మహిళల స్వయం ఉపాధికి దోహదపడటమే కాకుండా సమాజంలో పర్యావరణంపై అవగాహన పెంచుతాయని పేర్కొన్నారు. మహిళలు తమ ప్రతిభను మరింతగా వినియోగించి ఇలాంటి సృజనాత్మక ఉత్పత్తులు తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో జనార్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ అహ్మద్ హుస్సేన్, సంబంధిత అధికారులు, మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**వేసవిలో త్రాగునీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు**

**ప్రజలకు అందే నీరు పూర్తిగా శుద్ధిగా ఉండాలని ఆదేశం**

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 11 మార్చి 2026: ప్రజలకు అందించే త్రాగునీరు పూర్తిగా శుద్ధితో సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, రానున్న వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం కల్వకుర్తి పట్టణంలోని మిషన్ భగీరథ గ్రిడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 60 ఎమ్ఎల్‌డీ సామర్థ్యం గల నీటి శుద్ధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా త్రాగునీటి శుద్ధి ప్రక్రియ, కేంద్రం పనితీరును సమగ్రంగా పరిశీలించారు.

నీటి శుద్ధి కేంద్రంలో నిర్వహిస్తున్న నీటి నాణ్యత పరీక్షలను కలెక్టర్ పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. శుద్ధి ప్రక్రియలో పాటిస్తున్న విధానాలు, నీటి నిల్వ ట్యాంకులు, ఫిల్టరేషన్ వ్యవస్థ,



ప్రయోగశాలలో నిర్వహిస్తున్న పరీక్షల సామర్థ్యం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. నీటి నాణ్యతపై ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు అందే త్రాగునీరు పూర్తిగా సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్రాగునీటి శుద్ధి ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ నీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రజలకు అందించే త్రాగునీరు పరిశుభ్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా త్రాగునీటి సరఫరాలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.

ప్రతిరోజూ నిర్వహించే నీటి పరీక్షల నివేదికలను క్రమం తప్పకుండా నమోదు చేసి భద్రపరచాలని సూచించారు. అలాగే రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

కల్వకుర్తిలోని 60 ఎమ్ఎల్‌డీ సామర్థ్యం గల ఈ నీటి శుద్ధి కేంద్రం ద్వారా ప్రతిరోజూ కల్వకుర్తి మరియు అచ్చంపేట నియోజకవర్గాల్లోని సుమారు 460 గ్రామాలకు, అలాగే కల్వకుర్తి మున్సిపాలిటీకి రోజుకు సుమారు 50 మిలియన్ లీటర్ల త్రాగునీరు సరఫరా చేస్తున్నట్లు అధికారులు జిల్లా కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ అహ్మద్ హుస్సేన్, మిషన్ భగీరథ ఏఈ సంతోష్, తహసీల్దార్ తదితర శాఖల అధికారులు, మిషన్ భగీరథ సిబ్బంది పాల్గొన్నారు.



# కొంపల్లిలో పంజాబ్ &సింధ్ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

కొంపల్లి, మార్చి 11 (విజన్ ఆంధ్ర) : జిహెచ్ఎంసి పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ కొంపల్లి శాఖను బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ఘనంగా ప్రారంభించారు. బ్యాంకింగ్ సేవలు ప్రజలకు మరింత సులభంగా అందుబాటులోకి రావడానికి ఈ శాఖ ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొంపల్లి ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో బ్యాంకింగ్ సేవలు విస్తరించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కొత్తగా ప్రారంభమైన ఈ శాఖ ద్వారా స్థానిక వ్యాపారులు, ఉద్యోగులు, సామాన్య ప్రజలు వివిధ ఆర్థిక సేవలను సులభంగా పొందగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ జోనల్ మేనేజర్ వినోద్ కందేల్వాల్, బ్రాంచ్ మేనేజర్ విఘ్నేశ్వర్ సి., మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ కౌన్సిలర్లు చింతల దేవేందర్ యాదవ్, చింతల రవీందర్ యాదవ్, డప్పు కిరణ్, వినోద్, కోఆప్షన్ సభ్యులు వెంకటేష్, పాక్స్ డైరెక్టర్ మధుసూదన్, నాయకులు యాదగిరి, మహేష్, రఘు, చందు, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

వెల్దండ, 11 మార్చి (విజన్ ఆంధ్ర) : గ్రామ ప్రజల అవసరాల అనుగుణంగా సమస్యలు పరిష్కరించాలని స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్) కింద మంజూరైన 5 లక్షల రూపాయలతో 3వ వార్డులో బుధవారం సిసి రోడ్ పనులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు కల్పిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్,ఉప సర్పంచ్ ఎర్ర శీను ముదిరాజ్, వార్డ్ మెంబర్లు గుద్దటి కిష్టల్,ముదిగొండ కవిత రమేష్, గోసుల కొండయ్య, పిల్లి దేవేందర్, రేవెల్లి మానస రాజు, బాదేపల్లి రమేష్, సిరసనగండ్ల శేఖర్, వాణి పురుషోత్తమ చారి,రంగనాథం మల్లీశ్వరి, గోపి రెడ్డి రాఘవరెడ్డి,, కొయ్యల పుల్లయ్య,ఎండి అమీదు,మంగళగిరి శీను, మాడుగుల శంకర్, జోగు రవికుమార్, ఈదులపల్లి రాజు, మట్ట మల్లేష్ గౌడ్, అంగన్వాడి టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికపై కళా ప్రదర్శన

**నాగారం మండలం పస్తాల గ్రామంలో సాంస్కృతిక సారథుల అవగాహన కార్యక్రమం**

నాగారం మార్చి 11 ( విజన్ ఆంధ్ర ) నాగారం మండలం పస్తాల గ్రామంలో బుధవారం ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికపై సాంస్కృతిక సారథుల ఆధ్వర్యంలో కళా ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం భాగంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. పది వారాల పాటు గ్రామ సభలు నిర్వహించి పరిసరాల పరిశుభ్రత, గంజాయి -- డ్రగ్స్ నిర్మూలన, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల, పట్టణ, నియోజకవర్గ కేంద్రాల్లో వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు, ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో సర్పంచ్ నుంచి ఎమ్మెల్యే, ఎంపీ వరకు ప్రజాప్రతినిధులందరిని భాగస్వామ్యం చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిక్కి శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి శివకుమార్, జిల్లా టీం లీడర్ పల్లెల లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము, గంట బిక్షపతి, గడ్డం ఉదయ్, పాక ఉపేందర్, మాజీ శంకర్, మద్దిరాల మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, ములకలపల్లి మల్లమ్మ, సిరిపంగి రాధ, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జీడిమెట్లలో రూ.50 లక్షలతో నిర్మించిన కాలనీ పార్క్ ప్రారంభం

**ప్రజల జీవన ప్రమాణాల పెంపు, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్**

కుత్బుల్లాపూర్, మార్చి 11 (విజన్ ఆంధ్ర): ప్రజల జీవన ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ తెలిపారు. జీడిమెట్ల 132వ డివిజన్ పరిధిలోని వైష్ణోయి ఎంక్లేవ్‌లో రూ. 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన కాలనీ పార్కును బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు గత 12 సంవత్సరాలుగా కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేసి జీడిమెట్ల డివిజన్‌తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలను అభివృద్ధి చేశామని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పరచేందుకు కృషి కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైష్ణోయి ఎంక్లేవ్ అధ్యక్షులు రంగు వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి



ఎంపీఆర్ చంద్రశేఖర్, కోశాధికారి రాకేష్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, అనిల్, నరేందర్ రెడ్డి, జయం చారి పాల్గొన్నారు. సిల్వర్ పార్క్, అర్బానా, ఫ్రూట్స్ ఎంక్లేవ్, శ్రీని ఎంక్లేవ్ సహా పలు కాలనీల నివాసితులు హాజరయ్యారు.

# చెత్తకు చెక్... శుభ్రతకు శ్రీకారం

**ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా గాజులరామారం సర్కిల్‌లో ఎఫ్ఓబీలు, అండర్‌పాస్‌ల వద్ద ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం**

కుత్బుల్లాపూర్, మార్చి 11 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా గాజులరామారం సర్కిల్ పరిధిలో విస్తృత పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమ షెడ్యూల్ ప్రకారం ఆరో రోజు కార్యకలాపాల్లో భాగంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, రోడ్ అండర్ బ్రిడ్జిలు, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల వద్ద ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా షాపూర్ నగర్ ఎక్స్ రోడ్స్ వద్ద ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జిని పారిశుధ్య సిబ్బంది పూర్తిగా శుభ్రపరిచారు. బ్రిడ్జి మెట్లు, ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. అదేవిధంగా గాజులరామారం సర్కిల్ పరిధిలోని ప్రధాన




రహదారుల మధ్యనున్న సెంట్రల్ మీడియన్ల వద్ద కూడా శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించి చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ పాల్గొని పనులను పరిశీలించారు. గాజులరామారం సర్కిల్‌కు చెందిన పారిశుధ్య అధికారులు, సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు.

# మెట్‌పల్లిలో 5 ఇళ్లలో చోరీ మరో రెండు ఇండ్లలో చోరీకి యత్నం...

**దొంగతనాలతో వేంబేలుతున్న మండల ప్రజలు...**

**క్షేత్రస్థాయి పరిశీలన చేసిన ఏసిపి మాధవి..**

విజన్ ఆంధ్ర: శంకరపట్నం: మెట్టుపల్లి గ్రామంలో బుధవారం తెల్లవారుజామున 5 ఇండ్లలో చోరీకి పాల్పడి, మరో రెండిళ్లలో స్టోరీకి ఎత్తినట్లు గ్రామస్తులు బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు గ్రామస్తులు మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరా పట్నం మండలం లోని మెట్ పల్లి గ్రామంలో సూరం ప్రతాప్, కొండపాక దేవయ్య , ఓదెల సత్యనారాయణ, గుర్రం శ్రీహరి, ఏగుర్ల తిరుపతి, కి చెందిన ఇంట్లో చోరీకి పాల్పడి బంగారం వెండి నగదు ఎత్తుకెళ్లారని మరో రెండు ఇండ్లలో చోరీకి ప్రయత్నం చేసినట్లు ఆనవాళ్లు ఉన్నట్లు, బాధితులు బోరున విలపిస్తూ తెలిపారు. సమాచారం తెలుసుకున్న కేశవపట్నం పోలీసులు మెట్ పల్లి గ్రామానికి చేరుకొని విచారణ చేపట్టినట్లు తెలిపారు. మండలంలో వరుస దొంగతనాలు జరగడంతో మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండలంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించి దొంగతనాలను అరికట్టి మండల ప్రజలను కాపాడాలని మండలం ప్రజలు కోరుతున్నారు. సమాచారం తెలుసుకున్న హుజురాబాద్ ఏసిపి వి మాధవి, రూరల్ సీఐ పులి వెంకట్, కేశవపట్నం ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డి చోరీ జరిగిన ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి దర్యాప్తు నిర్వహించారు.

# డిస్ట్రిక్ట్ యూత్ ఫెస్టివల్ లో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్

## - కాకతీయ యూనివర్సిటీ వీసీ కె. ప్రతాప్ రెడ్డి గారితో కలిసి పాల్గొన్న వెడ్మ బొజ్జు పటేల్



ఉట్నూర్, మార్చి 11, (విజన్ ఆంధ్ర): ఉట్నూర్ కేంద్రంలోని పీఎంఆర్సీ లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా యూత్ ఫెస్టివల్ ప్రోగ్రాంలో కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె ప్రతాప్ రెడ్డి తో కలిసి పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ యూత్ ఫెస్టివల్ లో భాగస్వాములు అవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు, ఇక్కడ 12 రకాల పోటీలలో పాల్గొని ప్రతిభ కనబర్చాలన్నారు. నేను కూడా డిగ్రీ చదువుతున్నప్పుడు ఎన్ఎస్ఎస్ విద్యార్థిని అని ఆయన కాలేజీ రోజులు గుర్తు చేసుకున్నారు. జీవితంలో విద్యార్తి దశలోనే ఏదైనా సంకల్పించి, పట్టుదలతో ప్రయత్నిస్తే విజయం సాధించడం సులభం అన్నారు. చదువుతో పాటు అన్ని రంగాల్లో స్టూడెంట్స్ ముందుండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు, స్థానిక సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ మసీదులో ఘనంగా తోఫా పంపిణీ కార్యక్రమం

## ముస్లిం సోదరులకు కాంగ్రెస్ నాయకుల తోఫా పంపిణీ - ఐక్యత, సోదరభావం సందేశం

కుత్బుల్లాపూర్, మార్చి 10 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అంబేద్కర్ నగర్ మసీదులో తోఫా పంపిణీ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ముస్లిం సోదరుల మధ్య సోదరభావం, సేవాభావం, సమానత్వం వంటి విలువలను మరింత బలపరిచేలా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలాన్ హన్మంత్ రెడ్డి హాజరై ముస్లిం సోదరులకు తోఫాలు పంపిణీ చేశారు. అలాగే 131 డివిజన్ మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేంద్ర రెడ్డి, జాకీర్, సురేందర్ రెడ్డి, రమేష్, కుమార్, భగవాన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముస్లిం సోదరుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి



ఉంటుందని తెలిపారు. సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు అధ్యక్షుడు సలీం, ఉపాధ్యక్షుడు మార్బుల్, ఖయ్యూం, అక్బర్, అన్వర్, సమద్, గని, అజీజ్, జానీ, హఫీస్, జెస్సి, ప్రదీప్, ఫోటో స్టూడియో రాజు, దళిత సంఘం రాజు, యశబోయిన రాజు, నజీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారు "సోదరభావం -- సేవాభావం -- సమానత్వం" అనే సందేశాన్ని ప్రతిబింబిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తలనొప్పిగా ఎన్ఎంఎంఎస్ యాప్

అందోల్ మార్చి 11 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) ఈజీఎస్ ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఉపాధి కూలీల హాజరు వివరాలను ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా జియో ట్యాగింగ్ మొబైల్ తో పని ప్రదేశంలో నమోదు కాకా ఉపాధి కూలీలకు శాపంగా మారింది. ఇటీవల ప్రభుత్వం అమలు చేసిన కూలీల జియో టాకింగ్ ఫోటో ఫేస్ క్యాప్చర్ తో ఉపాధి సిబ్బందికి తలనొప్పిగా మారింది. ఉదయం ,మధ్యాహ్నం రెండు సార్లు ఫోటోలు అప్లోడ్ చేయాలని సూచించడంతో నెట్వర్క్ ఇబ్బందులు తలెత్తగా వందలాది మంది ఉపాధి పనులకు దూరమవుతున్నారు. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని ముప్పారం గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి పనుల కూలీల హాజరు వివరాలను నమోదు చేసే క్రమంలో ఆన్లైన్ వ్యవస్థలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో సుమారు వందమంది కూలీలు హాజరుకాగా ,కేవలం



ఇద్దరి కూలీల హాజరు మాత్రమే నమోదయ్యాయి. ఆన్లైన్లో హాజరు నమోదు కాకపోతే వేతనాలు రావనే సందేహంతో వందలాదిమంది వెనుదిరిగి పోతున్నారు. ఏది ఏమైనా ఉపాధి హామీ పథకంలో చేపట్టిన మార్పులతో ఉపాధి కూలీలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.

# పాడి రైతులు అభివృద్ధికి కృషి చేయాలి...

## పాడి పశువులతో ఆర్థిక ఎదుగుదల...

## సర్పంచ్ అనూష భాస్కర్....

విజన్ ఆంధ్ర: శంకరపట్నం: పాటి రైతులు పశు అభివృద్ధికి కృషి చేయాలి పాడి పశువులతో కుటుంబాలు ఆర్థికంగా ఎదుగుతాయని గ్రామ సర్పంచ్ పురం అనుషా భాస్కర్ అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం, శంకరపట్నం మండలంలోని గూడాటి పల్లె గ్రామంలో మొలంగూర్ పశు వైద్యశాల వైద్యాధికారి ఈ మాధవరావు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించి పశువులకు ఉచితంగా గాలి కొట్టు నివారణ దిగాలను వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన సర్పంచ్ అనుష భాస్కర్ పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. పాడి రైతులు పాడి పశువుల పెంపకం కు ప్రత్యేక చొరవ తీసుకొని, పాడి పశువుల పోషణతో కుటుంబ ఆర్థిక ఎదుగుదల ఎంతో దోహదపడుతుందని పాడి పశువుల ఎదుగుదల ఇంటికి ఎంతో ఆర్థిక స్పెషల్ బాటను పొందవచ్చునని సూచించారు. 168 పశువులకు గాలికుంటు నివారణ కోసం టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారిది మాధవరావు, వైద్యశాల సిబ్బంది పాడి రైతులు, పశువుల పెంపకం దారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి లక్ష్యసాధనలో సింగరేణిలోనే నెంబర్ వన్ స్థానంలో నిలుస్తున్నాయి

నస్పూర్, మార్చి 11 (విజన్ ఆంధ్ర) : శ్రీరాంపూర్ ఏరియా భూగర్భగనులు ఆర్కే న్యూటెక్ బాటలోనే ఎస్ఆర్పి 1 గని సైతం 22 రోజులు ముందుగానే ఆ ఘనత సాధించింది. ఈ సందర్భంగా బుధవారం గనిపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై గని అధికారులు, ఉద్యోగులను అభినందించారు. ఈ ఆర్థిక సంవత్సరం సింగరేణిలోనే శ్రీరాంపూర్ ఏరియా భూగర్భగనులు సత్తాచాటుతున్నాయి. ఫిబ్రవరి 19 నాటికే 40 రోజుల ముందుగానే వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించి ఆర్కే న్యూటెక్ గని సింగరేణి వ్యాప్తంగా అన్ని ఉపరితల, భూగర్భగనుల్లో ముందు వరుసలో నిలిచింది. ఇప్పుడు అదే బాటలో శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన మరో భూగర్భగని ఎస్ఆర్పి 1 సైతం రికార్డు సృష్టించింది. ఆర్థిక సంవత్సరం ముగింపుకు 22 రోజుల ముందే ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించింది. ఈ సందర్భంగా బుధవారం గనిపై ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ రక్షణతో కూడిన ముందస్తు ఉత్పత్తి కి కృషిచేసిన గని అధికారులు, ఉద్యోగులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో గని జీవితకాలం పెంపుతో పాటు రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి సమిష్టిగా కృషిచేయాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి ద్వారానే మార్కెట్లో నిలదొక్కుకోగలమని అందుకు ఉద్యోగులు ప్రత్యేక చొరవ



తీసుకోవాలన్నారు. ఈసందర్భంగా ఉత్పత్తి లక్ష్యసాధనలో బెస్ట్ పర్ఫామెన్స్ కనబరిచిన ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ తో పాటు, గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచి కార్యదర్శి మోతుకూరి కొమురయ్య, ఎస్ఆర్పి గ్రూప్ ఏజెంట్ రవికుమార్, గని మేనేజర్ ఆత్మారాం సహాని, రక్షణ అధికారి గోవిందచంద్ర ముర్కు సంక్షేమ అధికారి అరుణ్ తేజ, పిట్ కార్యదర్శి దాడి రాజయ్య, అధికారులు, సూపర్ వైజర్లు, మైనింగ్ స్టాఫ్, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాపూర్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

అందోల్ మార్చి 11 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక "కార్యక్రమం లో భాగంగా మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని ముస్తాపూర్ గ్రామంలో బుధవారం పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడమే ఈ 99 రోజుల ప్రణాళిక ప్రధాన లక్ష్యమని సి ఈ ఓ సిహెచ్ ఎల్లయ్య అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంకు పరిసరాలను పరిశుభ్రతగా ఉండేలా చూడాలని గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పడిగే జ్యోతి , ఇన్చార్జ్ ఎంపీడీవో ఎన్ చంద్రశేఖర్ , తహసిల్దార్ మల్లయ్య , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన



వెంకటాపురం (నూగూరు) మార్చి 11 (విజన్ ఆంధ్ర )
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన సదస్సు లో భాగంగా , ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని రాచపల్లి గ్రామం లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి నవీన్ మాట్లాడుతూ సహజ ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని మంగళవారం మండల పరిధిలోని రాచపల్లి లోని వ్యవసాయం క్షేత్రాలలో ప్రకృతి వ్యవసాయం మీద రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా క్రిమిసంహారక, రసాయన మందుల వాడకం తగ్గించవచ్చని తద్వారా పెట్టుబడి తగ్గి నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చు అని,ప్రకృతి వ్యవసాయం శిక్షణ కోసం 125 మంది రైతులను ఒక క్లస్టర్ గా ఎంపిక చేసి వారికి శిక్షణ ఇస్తున్నామన్నారు ..కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్యాం కుమార్ , సీఆర్పీలు శాంతకుమారి, వెంకటలక్ష్మి ,రాచపల్లి రైతులు పాల్గొన్నారు..

# ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎంఈఓకు వినతి



బాన్సువాడ మార్చి 11 (విజన్ ఆంధ్ర). ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బుధవారం బాన్సువాడ మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. 01. ఈ సంవత్సరశీ నిర్వహించబోయే జనగణన– 2026 లో నందు ఎస్జీటీ ఉపాధ్యాయు లందరి కీ యధావిధి గా డ్యూటీలు కేటాయించాలి. 02. ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానో పాధ్యాయుల కు సీనియర్ ఎస్ జి టి ఉపాధ్యాయుల కు సూపర్వైజర్ గా డ్యూటీలు కేటాయించాలి. 03. 2025 వేసవి సెలవుల్లో శిక్షణ లో పాల్గొన్న వారి కి ఈ ఎల్స్ ప్రొసీడింగ్ ఇవ్వగలరు. 04. గ్రామపంచాయతీ పేస్ –××లో ఎన్నికల విధుల ను నిర్వహించిన ఉ పాధ్యాయుల కు సీసీఎల్ మంజూరు చేయగలరు. 05. సర్వేలో పాల్గొన్న ఎస్ జి టి ఉపాధ్యాయుల కు గౌరవేతనాన్ని మంజూరు చేయుట గురించి చర్యలు తీసుకోగలర ని వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్జీటీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్, బాన్సువాడ ఎస్ జి టి సంఘం నాయకులు శ్రీకాంత్, నంద్యాల రవి కుమార్, సంజయ్, పండరి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జాలగూడలో విద్యుత్ సమస్య – ఏఈకి గ్రామస్తుల వినతి

చేవెళ్ల,మార్చి 11 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మండలం అల్లవాడ అనుబంధ గ్రామమైన జాలగూడలో నెలకొన్న విద్యుత్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని గ్రామస్తులు బుధవారం విద్యుత్ శాఖ ఏఈకి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో విద్యుత్ వైర్లు సడలిపోవడంతో పాటు కొన్ని స్తంభాలు ఒరిగిపోయిన పరిస్థితి నెలకొనడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కరెంట్ సరఫరా నిరంతరంగా లేకపోవడంతో ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు నిలిచిపోతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారణంగా రోజువారీ పనులు కూడా సజావుగా సాగడం లేదన్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు గ్రామస్తులు కలిసి వినతిపత్రం సమర్పించినట్లు పేర్కొన్నారు. గ్రామంలో విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించి సక్రమంగా సరఫరా కల్పించాలని వారు కోరారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి



చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అత్తెల్లి అమరేందర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, తిరుమలి కుమార్, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, ప్రవీణ్, విజయవర్ధన్ రెడ్డి, అశోక్ రెడ్డి, దేవేందర్, వెంకటయ్య, యాదయ్య, శరత్ పాల్ రెడ్డి, రాజశేఖర్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

## హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా జిహెచ్ఎంసీ మహిళా కార్మికులకు చీరల పంపిణీ

కుత్బుల్లాపూర్ మార్చి 11 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గణేష్ నగర్ పరిధి పద్మనగర్ ఫేస్––1లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు అకోడే శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు. అనంతరం ఆయన మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. అనంతరం హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా జిహెచ్ఎంసీ మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తూ



నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ మహిళా అధ్యక్షురాలు రాజనోల లక్ష్మి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్, డివిజన్ అధ్యక్షులు ఎండి జాకీర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, మన్నే రాజు, బేకు శ్రీనివాస్, బుయ్యని శివకుమార్, కయ్యూమ్, జెస్సి పాల్, ప్రదీప్, కుమార్, ప్రవీణ్, సురేందర్, రమేష్, అక్బర్, సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు సుజాత, సుజాత యాదవ్, అరుణ తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.

# దోస పహాడ్ అభివృద్ధికి గ్రామసభ అంకురార్పణ సర్పంచ్ వలపట్ల సైదమ్మ



పెన్ పహాడ్, మార్చి 11 ( విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని దోస పహాడ్ గ్రామంలో స్థానిక సమస్యల పరిష్కారం మరియు గ్రామాభివృద్ధి లక్ష్యంగా గ్రామసభను బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో సర్పంచ్ వలపట్ల సైదమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం, పంచాయతీ కార్యదర్శి జానీ వర్మ ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడటమే తమ పాలకవర్గ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ కార్యదర్శి జానీ వర్మ మాట్లాడుతూ, సభలో చర్చించిన అంశాలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాము, వార్డు మెంబర్లు మరియు గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రత్నపురి కళాశాలలో కిరాతకంగా విద్యార్థులపై దాడి

*-కరెంట్ కేబుల్ వైర్ తో చితకబాదిన ఉపాధ్యాయుడు*

*-మానవ మృగంలా మారిన హెచ్ఓడి షో రెడ్డి*

*-మానస్థాపానికి గురైన విద్యార్థులులి*

*తీవ్ర దుక్కశోకంలో తల్లిదండ్రులు*



హత్నూర 11మార్చ్ (విజన్ఆంధ్ర) మండల పరిధిలోని తుర్కల ఖానాపూర్ గ్రామ శివారులో రత్నపూర్ ఇనిస్ట్యూట్ కళాశాలలో మంగళవారం నాడు హోంవర్క్ చేయలేదన్న కారణంతో లెక్చలేర్ షోరెడ్డి 15 మంది విద్యార్థులను విచక్షణ రహితంగా కొట్టాడు విద్యార్థుల పట్ల రాక్షసత్వం ఈ దాడిలో 15 మంది విద్యార్థులు తీవ్ర రక్తస్రావంతో ప్రాణ భయంతో పరుగులు తీశారు. పరుగులు తీస్తుంటే వెంబడించి పట్టుకొని రూమ్ లో వేసి కొట్టాడు బాధిత విద్యార్థుల కథనం ప్రకారం లెక్చెరు తీవ్ర ఆగ్రహంతో విచక్షణ కోల్పోయి దాడికి పాల్పడ్డాడు తలుపులు పెట్టి కేబుల్ తీగతో ఎక్కడపడితే అక్కడ కొట్టడంతో విద్యార్థులు కాళు చేతులు తొడలపై గాయాలు అయ్యాయి కొట్టవద్దని ఎంత వేడుకున్నా దాడి వదిలిపెట్టలేదని విద్యార్థులు ఆరోపించారు. ఈ దారిలో గాయపడిన విద్యార్థులు రొయ్యపల్లి తుర్కల ఖానాపూర్ ఇంద్రేశం జైరాబాద్ తదితర గ్రామాల నుండి వచ్చిన విద్యార్థులుగా గుర్తించారు. బుధవారం నాడు రత్నపూరి కళాశాల ముందు ధర్నా చేస్తూ నినాదాలు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ధర్నా లో పాల్గొని కళాశాల డైరెక్టర్ దాట్లను అడగగా చాలా దూసురుగా ప్రవర్తిస్తూ అధిక సమాధానం ఇచ్చినాడు. ఏబీవీపీ సిఐటియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు భారీ ఎత్తున కళాశాల మూసివేయాలని కళాశాల యజమాన్యులపై చట్టరీత్య కేసులు పెట్టాలని అన్నారు. ఈ క్రమంలో పోలీసు బృందాలు చేరుకొని. విద్యార్థులకు పోలీసులకు మధ్య వాగ్వాదం జరుగుతుండగా జిన్నారం సీఐ రమణారెడ్డి ధర్మస్థలానికి చేరుకొని ఆయన మాట్లాడుతూ ధర్నా చేస్తున్న విద్యార్థులకు నాయకులకు కళాశాల యజమానులను పిలిపించి మళ్లొకసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసే బాధ్యత మీది ఉంటదని కళాశాల యజమానులకు తెలియజేశారు. అంతే కాకుండా విద్యార్థులను కొట్టిన లెక్చలేరును వెంటనే సస్పెండ్ చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్క గ్రామాల సర్పంచులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంతారం గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమం



చేవెళ్ల,మార్చి 11 (విజన్ ఆంధ్ర): ప్రజా పాలన ప్రగతి 99 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి, ఉప సర్పంచ్ కావలి వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. గ్రామంలోని రహదారులు, కాలనీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల, జ్యోతిబాపూలే బాలుర హాస్టల్‌లో వైద్య శిబిరం



టేకులపల్లి విజన్ ఆంధ్ర మార్చి 11 : వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ ఆధ్వర్యంలోని వైద్య బృందం కొయ్యగూడెం ఆశ్రమ పాఠశాల మరియు మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్‌ను సందర్శించి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో విద్యార్థులను పరీక్షించి అవసరమైన వారికి చికిత్స అందించారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం వంటశాల మరియు స్టోర్ రూమ్‌ను పరిశీలించిన అధికారులు, వంటశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కూరగాయలను బాగా కడిగిన తరువాత మాత్రమే వంటకు ఉపయోగించాలని వంటసిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీరామ్, స్థానిక ఎంపీడీవో శ్రీమతి మల్లీశ్వరి, ప్రిన్సిపల్ రవీందర్, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ అందరి బాధ్యత..

**- మొక్కలు పెంచడంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలి..!**

**- చెట్లు ఎండిపోకుండా ఉదయం, సాయంత్రం నీరు పెట్టాలి..**

**- నర్సరీని పరిశీలించిన లచ్యా తండా సర్పంచ్ గుగులోత్ సరోజ నరేందర్**



మరిపెడ, విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని లచ్యా తండా గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన హరితహారం మొక్కల పెంపకం, సంరక్షణల బాధ్యతలని చేపట్టాలని సర్పంచ్ గుగులోత్ సరోజ నరేందర్ నాయక్ అన్నారు. ఆమె మరిపెడ మండలంలోని లచ్యా తండా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హరితహారం నర్సరీని సందర్శించి, మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరోజ నరేందర్ మాట్లాడుతూ.. నర్సరీలో మొక్కలు పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చడంతో పాటు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. వేసవి కాలం కావడంతో ఎండలు మండుతున్నందున మొక్కలు ఎండిపోకుండా ఉదయం, సాయంత్రం నీళ్లు పోయాలని, ఎరువులను తప్పనిసరిగా వేస్తూ మొక్కలను సంరక్షించాలని సిబ్బందికి సూచించారు. మొలకెత్తని విత్తనాల స్థానంలో కొత్తగా విత్తనాలు నాటాలన్నారు. పిచ్చిమొక్కలు పెరిగితే వెంటనే తొలగించాలని,తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోత్ బాలు, వార్డ్ మెంబర్లు బానోతు బాగ్గి, గుగులోతు కవిత,కార్యదర్శి హారిక తదితరులు పాల్గొన్నారు.

# మొరసకుంట తండాలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

**ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలో ముమ్మరంగా వ్యాక్సినేషన్**



పెన్ పహాడ్, మార్చి 11( విజన్ ఆంధ్ర ) మండల పరిధిలోని మొరసకుంట తండా గ్రామ పంచాయతీలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం బుధవారం అత్యంత ఉత్సాహంగా జరిగింది. గ్రామ సర్పంచ్ భూక్య లింగమ్మ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పశువులకు టీకాలు వేసే ప్రక్రియను ప్రారంభించారు. మండల పశు వైద్యాధికారి ఏ. వెంకన్న పర్యవేక్షణలో పశువైద్య సిబ్బంది గ్రామంలోని పాడి పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లింగమ్మ మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల నేపథ్యంలో పశువులకు సోకే గాలికుంటు వ్యాధి పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ టీకా సౌకర్యాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. అనంతరం పశు వైద్యాధికారి వెంకన్న మాట్లాడుతూ, గాలికుంటు వ్యాధి సోకితే పశువులు నీరసించి పాల దిగుబడి తగ్గిపోతుందని, ముందస్తు టీకాలు వేయించడం ద్వారా ఈ ప్రమాదాన్ని అరికట్టవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు భూక్య నరేష్, భూక్య సురేష్, మునావత్ లక్ష్మి, బానోత్ నవ్య పశువైద్య సిబ్బంది ఎం సైదయ్య, ఏం సైదులు, మెహబూబా అలీ, డి నగేష్, జుబేర్, స్థానిక పాడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి - ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల,మార్చి 11 (విజన్ ఆంధ్ర): ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దామరగిద్ద (9వ వార్డు), పామెన (8వ వార్డు)లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలె యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ... వార్డులు పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య కార్యక్రమాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని అన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పెన్‌పహాడ్‌లో 'పది' పరీక్షల సందడి: విద్యార్థుల భవితకు సర్వం సిద్ధం!

పెన్‌పహాడ్, మార్చి 11(విజన్ ఆంధ్ర ) : విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పెన్‌పహాడ్ మండలం ముస్తాబైంది. ఎల్లుండి నుంచి ప్రారంభం కానున్న ఈ విద్యా యజ్ఞంలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 306 మంది విద్యార్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారి నకిరేకంటి రవి పరీక్షల ఏర్పాట్లపై పూర్తి స్థాయి సమీక్ష నిర్వహించి, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రకటించారు.

**రెండు కేంద్రాలు.. పకడ్బందీ వ్యూహం:**

విద్యార్థుల సౌకర్యార్థం మండల కేంద్రంలో రెండు ప్రధాన పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

కేంద్రం - ఏ జడ్పీ ఉన్నత పాఠశాల పెన్ పహాడ్ లో సౌకర్యాలతో విద్యార్థులు పరీక్ష రాయనున్నారు.

కేంద్రం - బి ప్రాథమిక పాఠశాల పెన్ పహాడ్ ప్రాంగణాన్ని కూడా పరీక్షా వాతావరణానికి అనుగుణంగా తీర్చిదిద్దారు.




మండలంలోని 8 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులతో పాటు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నడుపుతున్న కేజీబీవీ, జ్యోతిబాపూలే బాలికల విద్యాలయం, మరియు మోడల్ స్కూల్ విద్యార్థులు ఈ పరీక్షా కేంద్రాల్లో హాజరుకానున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం కార్పొరేట్ స్థాయి విద్యార్థులతో పోటీపడేలా ఈ ఏడాది ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించినట్లు విద్యాశాఖ వర్గాలు తెలిపాయి.

**నిరంతర నిఘా:**

పరీక్షల్లో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా 'సిట్టింగ్ స్క్వాడ్' మరియు 'ఫ్లయింగ్ స్క్వాడ్' నిఘా ఉండనుంది.

**మౌలిక వసతులు:**

ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి కేంద్రంలో ఓఆర్ఎస్ (ORS) ప్యాకెట్లు, తాగునీరు, మరియు ప్రథమ చికిత్స కిట్‌లను అందుబాటులో ఉంచారు.

పరీక్ష సమయంలో ఫ్యాన్లు, వెలుతురుకు ఆటంకం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ట్రాన్స్‌కో అధికారులతో సమన్వయం చేసుకున్నారు.

**ఎంఈఓ సందేశం:**

"విద్యార్థులు పరీక్షలను చూసి భయపడకూడదు. ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మండలానికి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి పెట్టాలి. పరీక్షా కేంద్రాలకు గంట ముందే చేరుకుని ప్రశాంతంగా ఉండాలి" అని ఎంఈఓ నకిరేకంటి రవి విద్యార్థులకు ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆల్ ది బెస్ట్ తెలిపారు.



# ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన అంగన్వాడీ టీచర్లు

భైంసా, మార్చి11(విజన్ ఆంధ్ర): అంగన్వాడీ టీచర్లు బుధవారం ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్‌ను కలిసి తమ సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు, ముఖ్యంగా తమకు బి.ఎల్.ఓ. డ్యూటీలు వేయవద్దని, దానివల్ల వృత్తిపరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యేకు వివరించారు, ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో డి. అనసూయ, ఎ. సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రజా పాలన' లక్ష్యం.. పెన్‌పహాడ్‌లో సర్పంచ్ ముమ్మర తనిఖీలు!



పెన్‌పహాడ్, మార్చి11( విజన్ ఆంధ్ర ) : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యచరణలో భాగంగా పెన్‌పహాడ్ మండల కేంద్రంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. బుధవారం స్థానిక ఎస్సీ కాలనీలో సర్పంచ్ వగ్గు రవి అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు.
ఈ సందర్భంగా కాలనీలోని వాటర్ ట్యాంక్ లోపలి భాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కాలనీలో గుట్టలుగా పేరుకుపోయిన చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను పరిశీలించి, వాటిని వెంటనే తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. గ్రామ స్వచ్ఛతే లక్ష్యంగా ఈ 99 రోజుల ప్రణాళికను విజయవంతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# దుమ్ము దూలితో ఇబ్బందులు...

## ట్యాంకర్‌తో నీళ్లు చల్లించిన కౌన్సిలర్ సిమ్రాన్ కలీ



బెల్లంపల్లి, మార్చి 11 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని కూరగాయల మార్కెట్ ప్రాంతంలో వాహనాల రాకపోకలతో ఎగిసిపడుతున్న దుమ్ము దూలితో వ్యాపారస్తులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక 19వ వార్డు కౌన్సిలర్ సిమ్రాన్ కలీం దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కౌన్సిలర్ సిమ్రాన్ కలీం బుధవారం మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టించారు. మున్సిపల్ సిబ్బంది ట్యాంకర్ ద్వారా ప్రతిరోజూ మార్కెట్ ప్రాంతంలో నీటిని స్ప్రే చేయిస్తూ దుమ్ము దూళి తగ్గించే చర్యలు చేపడుతున్నారు.

# గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాలు అందజేత



టేకులపల్లి విజన్ ఆంధ్ర మార్చి 11 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయ శాఖకు పాల్వంచకు చెందిన నవ లిమిటెడ్ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను బుధవారం అందజేసింది. ఈ సందర్భంగా టేకులపల్లి తాసీల్దార్ ఎల్.వీరభద్రం, సర్పంచ్ బోడ బాలు నాయక్ హాజరై మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని యువతకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను అందించడం అభినందనీయమన్నారు. లైబ్రేరియన్ ఆర్.నాగన్న మాట్లాడుతూ..గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాల కొరత ఉన్న నేపథ్యంలో నవ లిమిటెడ్ యాజమాన్యాన్ని సంప్రదించామని తెలిపారు. వెంటనే స్పందించి పుస్తకాలను అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వసంత, డీజీఎం ఏ జీ శంకర్, సీఎస్ఆర్ మేనేజర్ సీహెచ్. శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రాజేశ్, సీఎస్ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.



# పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

చేవెళ్ల,మార్చి 11 (విజన్ ఆంధ్ర): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ప్రజా పాలన--ప్రగతి కార్యాచరణ ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. 8వ వార్డు కౌన్సిలర్ దావల్గారి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్ బండారి శైలజా ఆగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య, చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... వీధుల్లో చెత్త వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల పరిష్కారానికి మార్చి

# 28న లోక్ అదాలత్



బెల్లంపల్లి మార్చి 11 విజన్ ఆంధ్ర : పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారం కోసం ఈ నెల 28న నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి న్యాయమూర్తి కోరారు. ఈ సందర్భంగా బుధవారం తన ఛాంబర్‌లో డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు. లోక్ అదాలత్ సేవలు ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందుతాయని పేర్కొన్నారు. రాజీ పద్ధతిలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకుని తమ సమయం, డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు. రాజీ మార్గం రాజమార్గమని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బును వృథా చేసుకోవద్దని ఆయన సూచించారు.

# టీపీటీఎఫ్ నిరసన ప్రదర్శన

టేకులపల్లి విజన్ ఆంధ్ర మార్చి 11 : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట పండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు కల్పించాలని, కాంట్రాక్ట్ రెసిడెంట్ టీచర్లను రెగ్యులరైజ్ చేసి వారికి మినిమం టైం స్కేల్ ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలనే ప్రధాన డిమాండ్ల సాధన కొరకు నిరసన ప్రదర్శన నిర్వహించి గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు,గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డికి మెమోరాండం సమర్పించడం జరిగిందని టిపిటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేవలం గిరిజన సంక్షేమ శాఖలోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో మాత్రమే పండిట్, పిఈటి పోస్టులు అప్‌గ్రేడ్ కాకుండా మిగిలి ఉన్నాయని,మిగిలిన అన్ని



యాజమాన్యాలలో పండిట్,పిఈటి పోస్టులను అప్‌గ్రేడ్ చేసి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి రెండు సంవత్సరాలు కావస్తున్నందున,గిరిజన సంక్షేమ శాఖలోని పండిట్,పీఈటీలకు నష్టం జరగకుండా వెంటనే పోస్టులను అప్‌గ్రేడ్ చేసి వారికి పదోన్నతులు ఇవ్వాలని అన్నారు. కాంట్రాక్టు రెసిడెంట్ టీచర్లు గత 25 సంవత్సరాలుగా గిరిజన సంక్షేమ శాఖలో కాంట్రాక్టు విధానంలో పనిచేస్తూ సేవలు అందిస్తున్నందున వారికి మినిమం టైం స్కేల్ ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించి వారి సర్వీసును రెగ్యులరైజ్ చేసి వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉన్నదని,ప్రతి ప్రాథమిక పాఠశాలలో పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని, సర్వీస్ పర్సన్లను నియమించాలని, గిరిజన సంక్షేమ శాఖలో కామన్ సర్వీస్ రూల్స్ ను రూపొందించి ఉపాధ్యాయులకు గ్రేడ్ వన్ హెచ్ డబ్ల్యుఓ,ఏటిడీఓ,డిటిడిఓ,డిడిలుగా పదోన్నతులు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి జోగా రాంబాబు, రాష్ట్ర అకమిక్ అకడమిక్ సెల్ మెంబర్ ఎం.రామాచారి,జిల్లా కార్యదర్శి కృష్ణ బాబు, కృష్ణయ్య, వెంకట్రామ్ రవి, ముత్తయ్య, రాములు, కస్నానాయక్, హరిలాల్ సుందర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీ జనరల్‌కు కేటాయింపు చట్ల ఉమేష్‌కు బలమైన మద్దతు, బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్

బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీ జనరల్‌కు కేటాయింపు చట్ల ఉమేష్‌కు బలమైన మద్దతు, బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్

ఆదిలాబాద్ జిల్లా బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఈసారి బీసీ జనరల్ వర్గానికి కేటాయించబడినట్లు వ్యవసాయ శాఖ వర్గాల నుంచి సమాచారం అందిందని స్థానిక నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి వివిధ మండలాల నుండి పలువురు నాయకులు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, బోథ్ ప్రాంతంలో బీసీ వర్గానికి చెందిన బలమైన నాయకుడిగా గుర్తింపు పొందిన చట్ల ఉమేష్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది.

బోథ్ నియోజకవర్గంలో ప్రజా సేవలో ఎప్పుడూ ముందుండే నాయకుడిగా చట్ల ఉమేష్ మంచి పేరు సంపాదించుకున్నారు. గతంలో ఈ-పూజ మరియు పాక్స్ డైరెక్టర్‌గా పనిచేసిన ఆయన రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ రైతుల నమ్మకాన్ని పొందారు. ప్రత్యేకంగా రైతులు కష్టాల్లో ఉన్న సమయంలో అనేక వ్యవసాయ భూములకు చేరుకునేలా గ్రావెల్ రోడ్లు ఏర్పాటు చేయడం, అలాగే రైతులకు రాకపోకలు సులభంగా ఉండేందుకు కల్వర్టులు నిర్మించడంలో



ఆయన కీలక పాత్ర పోషించారు. దీంతో అనేక గ్రామాల రైతులు తమ పంట పొలాలకు సులభంగా చేరుకునే అవకాశం కలిగిందని రైతులు తెలిపారు. అయితే, కొంతమంది వర్గాలు ఈ పదవిని బీసీలకు కాకుండా జనరల్ కేటగిరీకి మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయనే చర్చలు కూడా వినిపిస్తున్నాయి. దీనిపై బోథ్ ప్రాంతంలోని బీసీ సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే బీసీ జనరల్‌గా నిర్ణయించబడిన ఈ పదవిని మార్చకుండా బీసీలకు న్యాయం చేయాలని బీసీ వర్గాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇక మరోవైపు స్థానిక రాజకీయాల్లో ఉన్న వర్గపు రాజకీయాల మధ్య ఈ పదవి ఎవరికి దక్కుతుందనే ఆసక్తి నెలకొంది. డీసీసీ గ్రూప్‌కు దక్కుతుందా లేక నియోజకవర్గ ఇన్‌చార్జ్ గ్రూప్‌కు దక్కుతుందా అనే విషయం కూడా ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. బోథ్ నియోజకవర్గంలోని రైతులు, బీసీ సంఘాల నాయకులు మరియు యువత కూడా చట్ల ఉమేష్‌కు బలమైన మద్దతు ప్రకటిస్తున్నారని తెలిపారు. బోథ్ మార్కెట్ కమిటీ అభివృద్ధి, రైతులకు మెరుగైన సదుపాయాలు కల్పించడం, మార్కెట్ వ్యవస్థను బలోపేతం చేయడం వంటి అంశాల్లో ఆయన నాయకత్వం అవసరమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రైతు సంక్షేమం మరియు మార్కెట్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే నాయకుడిగా చట్ల ఉమేష్‌ను బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించాలని పార్టీ అధిష్ఠానం మరియు ప్రభుత్వాన్ని స్థానిక నాయకులు, రైతు సంఘాలు కోరుతున్నారు. ఇప్పటికే బీసీలకు కేటాయించిన ఈ పదవిని అలాగే కొనసాగిస్తూ బీసీ వర్గాలకు న్యాయం చేయాలని వారు స్పష్టం చేస్తున్నారు.

## రైతు సంక్షేమమే ప్రజాప్రభుత్వ లక్ష్యం

**- దోమలవాగు నుండి దిగువనున్న పంటపొలాలకు నీరు విడుదల**

**- రైతుల కళ్ళలో ఆనందం నింపేందుకు ఎమ్మెల్యే పాయం ప్రత్యేక కృషి**

బూర్గంపాడు మండలం ప్రతినిధి మార్చి 11 (విజన్ ఆంధ్ర ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకే తలమానికమైన సీతారామప్రాజెక్టుద్వారా బూర్గంపహాడ్ మండలం, నకిరిపేట పరిధిలోని దోమలవాగును అనుసంధానంచేస్తూమినీరిజర్వాయర్‌గా తీర్చిదిద్దేలా ముందడుగువేస్తూ ప్రస్తుతం దోమలవాగు పరిధిలో నెలకొన్న లక్ష్మీపురం-సంజీవరెడ్డిపాలెం-బూర్గంపహాడ్-మొరంపల్లిబంజర-నకిరిపేట-గోపాలపురం-పోలవరం-కొమ్ము నకిరిపేట-వేపలగడ్డ పరిధిలోని సుమారు 700B800 ఎకరాలగల వ్యవసాయ భూములు, రైతు కుటుంబాలకు నీరు అందించడమే లక్ష్యంగా దోమలవాగు తూము ద్వారా దిగువకు నీరు విడుదల చేసిన రైతుపక్షపాతి రైతుశ్రేయోభిలాషిపినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బ్గంపాడు మండల మండల అధ్యక్షుడు దుగ్గమూడి కృష్ణారెడ్డి మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి మైనార్టీ చైర్మన్ మహమూద్ ఖాన్ మండల సర్పంచులు కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు నాయకులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

యాదాద్రి మార్చి 11 వలిగొండ (విజన్ ఆంధ్ర) వలిగొండ పట్టణంలోని అయ్యప్ప కాలనీకి చెందిన పోతగాని భాగ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది బుధవారం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ. 10,వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కూర వెంకటేశం మారగోని మల్లయ్య బెలిదే దామోదర్ గంగరాజు సాయిలు దెబ్బటి వెంకన్న మార్క భగవంతు లగోని రాఘవేందర్ పబ్బు నాని గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## మాల జంగం ఆత్మగౌరవ శంఖారావానికి ఆహ్వానం

**-మార్చి 15న హైదరాబాద్‌లో నిర్వహించనున్న కార్యక్రమానికి హాజరు కావాలని పిలుపు**

**-మాల జంగం ఆత్మగౌరవ శంఖారావానికి ఆహ్వానం**

**-మార్చి 15న హైదరాబాద్‌లో నిర్వహించనున్న కార్యక్రమానికి హాజరు కావాలని పిలుపు**



విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : తెలంగాణ రాష్ట్ర మాల జంగం మహేశ్వర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ సర్కిల్ వద్ద ఉన్న విశ్వేశ్వరయ్య భవన్‌లో నిర్వహించనున్న మాల జంగం కుల ఆత్మగౌరవ శంఖారావం కార్యక్రమానికి హాజరుకావాలని సంఘ నాయకులు పిలుపునిచ్చారు.సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పర్స శ్యామ్ రావు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాలూకా రాజేందర్ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని ముస్తాబాద్, అవునూర్ గ్రామాల్లో సంఘ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా దాసరి విశ్వనాథ్, దాసరి దేవయ్య, దాసరి భీమ్, ఆరె నాగలింగం, ఆరె గురుమూర్తి, కృష్ణ రాజులను కలిసి కార్యక్రమానికి హాజరుకావాలని సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి చిదిరే ప్రభు స్వామి, కోశాధికారి కందూరి సత్యలింగం, వర్కింగ్ ప్రెసిడెంట్ తమ్మడి రాజలింగం, మెండే మురళి, కురుకుంట్ల శ్రీశైలం, మెండే అనిల్, ఆరె నాగేశ్వర్, ఏర్పుల రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారావుపేట రైతు వేదికలో అవగాహన

బెల్లంపల్లి మార్చి 11 విజన్ ఆంధ్ర : కాసిపేట మండలంలోని ధర్మారావుపేట రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వానపాముల పెంపకం, వర్మికంపోస్ట్ తయారీ, హెచ్‌టీ పత్తి సాగు దుష్ప్రభావాలు, యూరియా బుకింగ్ యాప్ వినియోగం, పంట మార్పిడి, నానో యూరియా, నానో డి.ఏ.పీ వినియోగంపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జుగునాక రాధ, మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీధర్, దీప్తి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో సి ఓ ఈ బాయ్స్ బెల్లంపల్లి విద్యార్థుల ప్రతిభ

బెల్లంపల్లి మార్చి 11 విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు లో ఈనెల 7 నుంచి 9 వరకు నిర్వహించిన 69వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ అండర్-14 బాలుర టోర్నమెంట్‌లో అదిలాబాద్ జిల్లా జట్టు ప్రథమ స్థానం సాధించింది. ఈ జట్టులో బెల్లంపల్లి సి ఓ ఈ బాయ్స్ పాఠశాల నుంచి తొమ్మిది మంది విద్యార్థులు ఉండడం విశేషం.

సెమీఫైనల్‌లో మెదక్ జిల్లా జట్టుపై 9-7 పరుగుల తేడాతో విజయం సాధించిన అదిలాబాద్ జిల్లా జట్టు, ఫైనల్‌లో నిజామాబాద్ జిల్లా జట్టును 3-2 పరుగుల తేడాతో ఓడించి చాంపియన్‌గా నిలిచింది. దీంతో ఆటగాళ్లు బంగారు పతకాలు అందుకున్నారు.

ఈ పోటీల్లో డి. విశ్వతేజ, బి. రిసేంద్ర వర్మ, జి. సుశాంత్, ఏ. గౌతమ్, ఎస్. విజయ్ చంద్ర, ఏ. శ్రీహర్షవర్ధన్, ఎస్. కృష్ణ అర్జున్, ఏ. సంకీర్ సాయి తదితర విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలైన విద్యార్థులకు



ప్రిన్సిపాల్ ఆకిడి విజయసాగర్ బహుమతులు, మెడల్స్ అందజేశారు. జిల్లా జట్టుకు కోచ్‌లు, మేనేజర్లుగా బండి రవి, అల్లూరి వామన్ వ్యవహరించినట్లు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి యాకూబ్ తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ముచ్చుకుర్తి రాజశేఖర్ పాల్గొన్నారు.

# తెలంగాణ రజక సంఘం జిల్లా అధ్యక్షునిగా అయితు బాపు

మల్హార్, మార్చి 11 విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్ర రజక సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షునిగా మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు అయితు బాపు నియామకం అయ్యారు. బుధవారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో జిల్లా కమిటీల నియామకంలో బాగంగా తెలంగాణ రజక సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్ రజక చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాపన్న మాట్లాడుతూ జిల్లాలో రజక సంఘం గ్రామ, మండల కమిటీల నియామకం చేసి రజక సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. రజకులతో జిల్లా కేంద్రంలో త్వరలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్ కు, రాష్ట్ర కమిటీ కి అయితు బాపు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా పశు సంవర్థక శాఖాధికారి బి. కిరణ్

కురవి ,మార్చి 11,మేజర్ న్యూస్ (విజన్ ఆంధ్ర ) : పాడి రైతులు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను సాద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి బి. కిరణ్ అన్నారు. జాతీయ గాలి కుంటు నివారణ కార్యక్రమం లో భాగంగా జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం కురవి మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన శిభిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి బి. కిరణ్ మాట్లాడారు. గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు మండల పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు మూడు నెలలు పై బడిన పశు వులకు వేయడం వలన వ్యాధి నుంచి రక్షించుకోవడమే కాకుండా పశువులు ఆరోగ్యంగా ఉండి పాల దిగుబడి పెరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాలల్లో ఈ నెల 10 నుంచి ఏప్రిల్ 9 వరకు



ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం లో మండల పశువైద్యాధికారి తేళ్ల రాజేందర్ యాదవ్, పశు వైద్య సిబ్బంది జె వి ఓ రేవతి పశు మిత్ర శారద రవి వినయ్ పాడి రైతులు పాల్గొన్నారు.

# డంప్ యార్డ్‌గా మారిన చేవెళ్ల గెస్ట్ హౌస్ ప్రాంగణం



చేవెళ్ల,మార్చి 11 (విజన్ ఆంధ్ర): చేవెళ్లలోని ప్రభుత్వ గెస్ట్ హౌస్ ఆవరణ చెత్తతో నిండిపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఈ ప్రాంగణంలో కొంతమంది వ్యాపారులు తమ దుకాణాల నుంచి వచ్చిన చెత్తాచెదారిని తీసుకొచ్చి పడేస్తున్నారని ప్రజలు తెలిపారు. దీంతో ఆ ప్రాంతం డంప్ యార్డ్‌ను తలపించేలా మారిందని అంటున్నారు. చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వ్యాపిస్తూ పరిసరాలు అస్వచ్ఛంగా మారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా అవసరాలకు ఉపయోగపడాల్సిన గెస్ట్ హౌస్ ప్రాంగణం ఇలాంటి పరిస్థితికి చేరుకోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చెత్తను తొలగించి పరిశుభ్రత కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పోతుగల్ పీహెచ్‌సీలో ప్రత్యేక వైద్య పరీక్షలు ప్రజా పాలన

- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహణ...
- భారీగా హాజరైన ప్రజలు
- పోతుగల్ పీహెచ్‌సీలో ప్రత్యేక వైద్య పరీక్షలు ప్రజా పాలన

-- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహణ...

భారీగా హాజరైన ప్రజలు



విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలపై అవగాహన కల్పించడంతో పాటు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాతా--శిశు ఆరోగ్య సేవలు, కిశోర బాలికల ఆరోగ్య పరీక్షలు, వృద్ధులకు వైద్య సేవలు, రక్తపోటు, కంటి పరీక్షలు, మధుమేహం వంటి వ్యాధుల పరీక్షలు నిర్వహించారు. అలాగే అవసరమైన వారికి వైద్య సలహాలు, మందులు అందజేశారు. గ్రామ ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ, ఉప సర్పంచ్ కోల కృష్ణ, వైద్యాధికారి డాక్టర్ ఆఫీజా, వార్డు సభ్యులు పాల్గొన్నారు. అలాగే మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులు, ఆశా వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది మరియు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. గ్రామాల అభివృద్ధి మరియు ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, ఆరోగ్య సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులు కోరారు.

# వార్డుల్లో పారిశుధ్య పనుల తనిఖీలు

బెల్లంపల్లి, మార్చి 11 విజన్ ఆంధ్ర : ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక'లో భాగంగా బెల్లంపల్లి మున్సిపాలిటీలో పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి, కౌన్సిలర్లతో కలిసి 5, 11, 28వ వార్డుల్లో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు.

డ్రైనేజీల శుభ్రత, చెత్త తొలగింపు, పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించిన అధికారులు తడి చెత్త--పొడి చెత్త వేరు చేయడం, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. వార్డుల్లో ఉన్న సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెత్తను మున్సిపల్ చెత్త బండిలోనే వేయాలని సూచించారు. పట్టణాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అవసరమని కోరారు.

ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు గోగర్ల స్వప్న, గాలి సుమలత,చిప్ప అర్చన , చింతల వసంత, డికొండ పద్మ, నీలి హారిక, జంగం కల్పన, కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..



# హుస్నాబాద్‌లో పురాతన బురుజు స్థలం కబ్జా?

**ఆనాడు దొరసాని బావి నేడు బూరుజు స్థలం, ఐదు గిరుకల భావి స్థలం కూడా**

**హుస్నాబాద్ లో ఎక్కడ కాళీ స్థలం ఉంటే అక్కడ కబ్జా చేయడమే**

**కబ్జాదారుల నుండి బురుజు స్థలంతో పాటు హుస్నాబాద్ లో ఉన్న ఖాళీ స్థలాలను కాపాడాలని మంత్రి పోన్నం ప్రభాకర్ కి పట్టణ ప్రజల విజ్ఞప్తి**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 11: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిదిలోని 20వ వార్డులో పురాతన బురుజు స్థలం కబ్జాకు గురైంది. కొందరు కబ్జా దొంగలు కందకాలు తవ్వి బురుజు గుడి స్థలాన్ని కబ్జా చేశారు. ఈ సందర్బంగా హుస్నాబాద్ పట్టణంలోని బురుజును బురుజు వద్ద భక్తులందరూ హుస్నాబాద్ గడి మైసమ్మగా కొలుస్తారు. కాకతీయుల కాలం నుండి బురుజు చుట్టూ విశాలమైన స్థలం ఉండేది కానీ రాను రాను ఆ స్థలం లేకుండా పోయింది కబ్జాకు గురైంది. కాని మున్సిపాలిటీ అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. బురుజు గుడి ముందు ముందు వాకిలిని త్రవ్వి దేవతగా కొలిచే బురుజు గుడి ప్రక్కన స్థలంలో పిల్లర్ కందకాలు తీశారు. భక్తులకు దారి లేకుండా కొందరు కందకాలు తవ్వారు. గతంలో ఆనాడు పట్టణంలో దొరసాని బావిని కూడా కబ్జా చేసి మాయం చేశారు. నేడు ఇప్పుడు ఎన్నో ఏళ్ల చరిత్ర హుస్నాబాద్ కే తలమాణికంగా కలిగిన బురుజును కొందరు అక్రమార్కులు కనుమరుగు చేసే పరిస్థితి చేస్తున్నారు. ఆనాడు దొరసాని బావి ఈనాడు బురుజు దీనికి కారణం కొందరు స్థానిక నాయకులు కారణం అని ఆరోపణలు ఉ న్నాయి. అక్రమార్కుల వల్ల హుస్నాబాద్ భ్రష్టు పట్టిపోతుంది. స్థానిక మంత్రి బురుజులో కొలువై ఉన్న గడి మైసమ్మ మీరే కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. బురుజు అన్యాక్రాంతం కావద్దని, ఆఫీస్ రోడ్ లో గల ఐదు గిరుకల బావి స్థలాన్ని కూడా గతంలో కూడ్చివేయగా ఆ స్థలాన్ని అక్రమించుకొని అనుభవిస్తున్నారు. ఆ ఐదు గిరుకల భావి స్థలంలో పురపాలక సంఘం తరపున రెండు రూములు నిర్మించవచ్చని కిరాయికిస్తే ఆదాయం కూడా వస్తుందని, రెండు కుటుంబాలకు జీవన ఉపాధి దొరుకుతుందని స్థానిక ప్రజలు కోరుతున్నారు. హుస్నాబాద్ లో ప్రభుత్వ స్థలం ప్రైవేట్ స్థలం లేకుండా సంవత్సరాలుగా కొందరు అక్రమాదారులు అక్రమించుకుంటున్నారు. మున్సిపల్ అధికారులు అక్రమ స్థలాలపై ఇంటి నెంబర్లు ఇవ్వడం దొంగచాటుగా రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు అక్రమార్కులకు సహకరిస్తున్నారు. హుస్నాబాద్ లో ప్రభుత్వ స్థలాలపై అధికారులు పూర్తి విచారణ చేసి మొత్తం స్థలాలలో మున్సిపల్ ఆధ్వర్యంలో స్వాధీనంలోకి తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. హుస్నాబాద్ లో ఉన్న ఖాళీ స్థలాలను కబ్జాదారుల దొంగల నుండి స్థలాన్ని కాపాడాలని హుస్నాబాద్ వన్నె తెచ్చిన బురుజును అభివృద్ధి చేయాలని స్థానిక మంత్రిని మున్సిపాలిటీ పాలకవర్గాన్ని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# రోడ్లను శుభ్ర పరిచిన పాలకవర్గ సభ్యులు

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో కార్యక్రమాలు

## సర్పంచ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు.....



బాన్సువాడ మార్చి 11 (విజన్ ఆంధ్ర). రోడ్లను శుభ్రపరచిన పాలకవర్గ సభ్యులు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “99 డేస్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ తాడ్కోల్ గ్రామం లో ఓహెచ్ఎస్ఆర్ నీటి ట్యాంక్‌ను శుభ్రపరచడం, రోడ్లు, డ్రైనేజీలు పెంట కుప్పలను శుభ్ర పరచడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్ ఇవ్వడం కూడా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ. ప్రభుత్వము గ్రామాల సుందరి కర్ణలో భాగంగా చేపట్టిన ప్రజాపాలనలో ప్రతిరోజు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామంలో ప్రగతి లక్ష్యంగా చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం చేస్తూ ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలను సాధించడంలో గ్రామ పాలకవర్గ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించడంతోపాటు ప్రభుత్వ ఆశయం నెరవేర్చే విధంగా కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామస్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి పాల్గొన్నారు.

# మైనార్టీలకు రంజాన్ తోఫా పంపిణీ



జహీరాబాద్, మార్చి 11 (విజన్ ఆంధ్ర) : జహీరాబాద్ మండలం హుగ్గేల్లీ గ్రామంలో బుధవారం ముస్లిం మైనార్టీలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తోఫా కిట్లను గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న తోఫా కిట్లు మైనార్టీలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ పంపిణీ

## --- జిల్లా సర్పంచ్ ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్

కౌడిపల్లి, మార్చి 11( విజన్ ఆంధ్ర): కౌడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఫేర్‌వెల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా యువనేత కౌడ శ్రీనివాస్ గుప్తా తన స్వంత నిధులతో విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్‌ను అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలితాదేవి, ఉపాధ్యాయ బృందం, సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్, ఉపసర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్ తదితరులు శ్రీనివాస్ గుప్తాను శాలువాతో సత్కరించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలరాజ్, వార్డు సభ్యులు దేవేందర్, రాగుల భూమయ్య పటేల్, యువనాయకులు వెంకటేష్ గుప్తా, కుర్మ లక్ష్మణ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలను అరికట్టాలి

## -- సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి

యాదాద్రి మార్చి 11 వలిగొండ (విజన్ ఆంధ్ర) విద్యుత్ కోతలను అరికట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు బుధవారం మండలంలోని సుంకిశాల గ్రామంలో విద్యుత్ కోతలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ఇటీవల కాలంలో విద్యుత్ కోతలు పెరిగాయని ప్రస్తుతం వేసవికాలంలో ఇవి మరింత పెరగడంతో దీనివల్ల రైతులు విద్యుత్ ఎప్పుడు వస్తుందోనని ఎదురు చూడాల్సి వస్తుందని తమ మోటర్లు కాలిపోతున్నాయని దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మరోవైపు జనావాసాల్లో ఉండే ప్రజలు విద్యుత్ కోతల వల్ల తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం అధికారులు విద్యుత్ కోతలను నివారించి సక్రమమైన విద్యుత్తును అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి



ముత్యాలు, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, చెరుకు జంగయ్య, మంగ పాండు,పోలేపల్లి ఉప్పలయ్య, ఈతాప నగేష్, కాటేపల్లి వెంకటేశం, పోలేపల్లి పెద్ద స్వామి, తదితరులు పాల్గొన్నారు

# 102 వాహన సేవలు గర్భిణీలకు వరం

జహీరాబాద్ మార్చి 11 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీల సౌకర్యార్థం ప్రారంభించిన 102 అంబులెన్స్ సేవలు జహీరాబాద్ నియోజకవర్గంలో గర్భిణీలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని ప్రజలు, గర్భిణీలు తెలిపారు. జహీరాబాద్, న్యాల్కల్, మొగుడంపల్లి, కోహీర్, ఝరాసంగం, రాయికోడ్ మండలాల్లో 102 సేవలు సమర్థవంతంగా కొనసాగుతున్నాయి. నిత్యం తక్కువ జీతంతో తమ కుటుంబాలను పోషిస్తూ 102 వాహన పైలెట్లు ప్రజలకు సేవలందిస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 102 వాహనాల ద్వారా వివిధ గ్రామాల నుండి పదుల సంఖ్యలో గర్భిణీలను జహీరాబాద్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, చికిత్స అనంతరం తిరిగి వారి స్వగ్రామాలకు సురక్షితంగా చేర్చుతున్నట్లు తెలిపారు. ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న 102 పైలెట్ల సేవలను ప్రభుత్వం గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు. బుధవారం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలోని 102 వాహనాలను ప్రోగ్రామ్ మేనేజర్ సంపత్, జిల్లా ఇంచార్జ్ హుస్సేన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 102 వాహనాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించినట్లు ప్రోగ్రామ్ మేనేజర్ సంపత్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 102 పైలెట్లు ఎప్పటికీ రోగులకు అందుబాటులో ఉండాలని, గర్భిణీల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ 102 వాహనాల పైలెట్లు పాల్గొన్నారు.

# కేంద్ర ఆర్థిక పథకాల పాత్ర పై సెమినార్...

బోధన్, మార్చి11 (విజన్ ఆంధ్ర) : స్వయం ప్రతిపత్తి కలిగిన బోధన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో “సమ్మిళిత వృద్ధికి వ్యవస్థాపకత: ప్రభుత్వ ఆర్థిక పథకాల పాత్ర” అనే అంశంపై బుధవారం జాతీయ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రిసోర్స్ పర్సన్, కీ నోట్ స్పీకర్‌గా వాణి ఎన్.లాటూర్కర్, సీనియర్ ప్రొఫెసర్ (స్కూల్ ఆఫ్ కామర్స్, మేనేజ్మెంట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, నాందేడ్) హాజరై ఉపన్యాసం ఇచ్చారు. విశిష్ట అతిథిగా టి.సుమన్ గౌడ్, వెల్‌నెస్ హాస్పిటల్స్ ఎం.డి., ప్రత్యేక అతిథిగా డా. మదన్మోహన్, ఇండోర్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ లు పాల్గొన్నారు.

సెమినార్‌లో భాగంగా పీఎం ముద్ర యోజన, స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, పీఎం స్వనిధి వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా యువత స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు కూడా పాల్గొన్నారు.

కార్యక్రమం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ సి.హెచ్. ఆంజనేయులు, డీన్ (ఫ్యాకల్టీ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, తెలంగాణ యూనివర్సిటీ), ప్రొఫెసర్ జి.రాంబాబు, ప్రిన్సిపల్ (ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్, తెలంగాణ యూనివర్సిటీ) లు హాజరయ్యారు.



ప్రత్యేక అతిథిగా డా. మారుతీరావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ (గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాల ప్రయోజనాలను నేటి యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సురేష్, వైస్ ప్రిన్సిపల్ డా.పి.వి.వి.ఎస్. వరప్రసాద్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

బూర్గుపాడు మండల ప్రతినిధి మార్చి 10 ( విజన్ ఆంధ్ర ) : యడారి శివరామకృష్ణ టీ టైప్స్ సారపాక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మసీద్ రోడ్డు నందు గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న 67 మంది (తెలుగు మీడియం, మరియు (ఇంగ్లీష్ మీడియం) విద్యార్థిని విద్యార్థులకు బుధవారం నాడు పాఠశాలలో నిర్వహించే ఫేర్వెల్ డే సందర్భంగా బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్ మీడియా డెవలప్మెంట్ సొసైటీ (రిజిస్ట్రేషన్ నెంబర్ 259/2025) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, తెలంగాణ వాణి ప్రతినిధి, టీ టైప్స్ అధినేత యడారి శివరామకృష్ణ తన తండ్రి కీ'శే' యడారి సీతారాములు (సీతయ్య) జ్ఞాపకార్థంగా తన సొంత ఖర్చులతో సారపాక ప్రభుత్వ పాఠశాల నందు అదేవిధంగా సారపాక లోని కొందరు నిరుపేద విద్యార్థులకు కలిపి 100 కిట్ల పరీక్ష సామాగ్రిని (పరీక్ష పాడ్, రెండు పెన్నులు, స్కేలు, పెన్సిల్స్, ఎరేజర్, షార్ప్ నర్) లను విద్యార్థిని విద్యార్థులకు, శివరామకృష్ణ మిత్రులైనటువంటి గార్లపాటి సుధాకర్, బనాత రాజా, ప్రెస్ క్లబ్ సభ్యులతో అందజేశారు...ఈ సందర్భంగా యడారి శివరామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేయుటకు సహకరించిన పాఠశాల

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



కురవి ,మార్చి 11,మేజర్ న్యూస్ (విజన్ ఆంధ్ర ) : కురవి మండలం బలపాల ప్రాథమిక పాఠశాల లోబుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు ఉత్సహం గా పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులుగా రామగాని నిక్షిత్, ఎంఈఓ గా బానోతు వాసు సాయి హర్షలు పాత్రలు పోషించగా, మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా కృత్యాధారణ బోధనతోవిద్యార్థులనుఉపాధ్యాయులను,గ్రామస్తులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి వి జ్యోతి, టి రామారావు లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు పి. వామిక వజ్ర, ఎన్ దుర్గా శర్వాణి,పి వివేక్,ఎస్ కళ్యాణిలను ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు విజేతలు గాఎంపికచేశారు. విజేతలకుప్రధానోపాధ్యాయురాలు తేలుకుంట్ల సునీత ఏ ఎ పి సి చైర్మన్ పద్మలు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టీ. మమత, వి జ్యోతి, జి.వినోద్ కుమార్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అంతారం గ్రామ బోరుబావి హైవే పరిధిలోకి..

## - ఆర్డీవోను ఆశ్రయించిన పాలకవర్గం సభ్యులు



చేవెళ్ల,మార్చి 11 (విజన్ ఆంధ్ర): నేషనల్ హైవే విస్తరణ పనుల్లో భాగంగా అంతారం గ్రామ పంచాయతీకి చెందిన బోరుబావి హైవే పరిధిలోకి రావడంతో గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి, ఉప సర్పంచ్ కావలి వెంకటేశ్ బాబు ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, స్థానిక ప్రజలతో కలిసి బుధవారం చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డిని కలిసి సమస్యను వివరించి వినతి పత్రం సమర్పించారు. గ్రామ పరిధిలో జరుగుతున్న నేషనల్ హైవే విస్తరణ పనుల్లో భాగంగా ఉన్న బోరుబావి హైవే మార్గంలో ఉండటంతో దానిని తొలగించాల్సి ఉంటుందని ఎన్‌హెచ్ఏఐ అధికారులు గ్రామ ప్రతినిధులకు తెలిపారు. ప్రస్తుతం బోరుబావి ఇంకా తొలగించలేదని, అయితే రెండు నుంచి మూడు రోజుల్లో తొలగించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ బోరుబావి ద్వారా గ్రామ ప్రజలకు చాలా కాలంగా తాగునీరు అందించబడుతుందని, అసలే వేసవి కాలం.. అది తొలగిపోతే గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తే అవకాశముందని గ్రామ ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి, ఉప సర్పంచ్ కావలి వెంకటేష్ బాబు తదితరులు ఆర్డీవోను కలిసి కనీసం పది రోజుల సమయం ఇవ్వాలని, కొత్త బోరుబావి ఏర్పాటు చేసే వరకు ప్రస్తుతం ఉన్న బోరును తొలగించకుండా అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన ఆర్డీవో హైవే పనులు అత్యంత ప్రాధాన్యతతో కొనసాగుతున్నందున పనులను నిలిపివేయడం సాధ్యం కాదని, అయితే హైవే పరిధిలో ఉన్న బోరుబావి తొలగించాల్సి వచ్చిన పక్షంలో దానికి నష్టపరిహారం అందజేస్తామని, గ్రామ పంచాయతీ తరపున మరో ప్రదేశంలో కొత్త బోరుబావి ఏర్పాటు చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరలోనే కొత్త బోరుబావి ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని గ్రామ ప్రజలకు సర్పంచ్ జుట్టు రామస్వామి హామీ ఇచ్చారు. అధికారులను కలిసిన వార్డు సభ్యుడు ప్రవీణ్ గౌడ్, నాయకులు చాకలి సుధాకర్, వెంకటేష్, గ్రామస్తులు ఉన్నారు.

# పేదల సంక్షేమము - వారి అభివృద్ధి ముఖ్యం

## ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళిక లో సర్పంచ్ పామేన నర్సింలు

## - గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా



షాబాద్,మార్చి11(విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పామెన నర్సింలు ఆధ్వర్యంలో జరుగుతున్న నర్సరీ పనులు, ఇంకుడు గుంతలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేవెళ్ల ఆర్ డి ఓ, షాబాద్ ఎంపీడీఓ అపర్ణ, ఎంఆర్ఓ అన్వర్, ఎం పి ఓ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మంచి ఫలితాలను ఇస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని ప్రజలందరూ అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. గ్రామ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నేరట్ల సావిత్రి, వార్డ్ సభ్యులు,గ్రామ పెద్దలు, యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# భైంసాలో ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ



భైంసా :మార్చ్ 11:విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 11మంది ఆర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**కుటుంబ వివాదాల పరిష్కారంలో షీ టీం పాత్ర...**

ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

**పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష....**

ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# బాలికల ఉన్నత పాఠశాలలో వీడ్కోలు సమావేశం

ముధోల్:11మార్చ్:విజన్ ఆంధ్ర : మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావే శాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు గీత మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణగా చదివితే భవిష్యత్తులో మంచి స్థానాల్లో ఉంటారన్నారు. వచ్చే పదోతరగతి వార్షిక పరీక్షలు భయం లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో రాయాలని సూచించారు. కష్టపడి చదివితే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచిది పేరును తీసుకరావాలన్నారు. అనంతరం విద్యార్థులకు మార్గదర్శనం చేసిన ఉపాధ్యాయులకు చిరు జ్ఞాపకా లను అందజేశారు. ఈ కార్యక్ర మంలో స్వర్ణలత, కవిత, అంజుమ్, నీరజ, కవిత యాదవ్, విశ్రాంత ఉపాధ్యాయులు గంగాధర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్.జి.సి కార్యక్రమంలో సీడ్ బాల్స్, మట్టి కుండల తయారీపై విద్యార్థులకు అవగాహన



మల్దకల్,మార్చి 11(విజన్ ఆంధ్ర): జోగులంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో చైతన్యం కల్పించేందుకుూవీ ూఎ=× జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మల్దకల్ లో చీఫ్అశీఅఖశ్రీ +తీవవఅ జశీతీజూం (చీ+జ) ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సీడ్ బాల్ తయారీ విధానం పై అవగాహన కల్పించడమైనది మరియు మట్టి కుండల తయారీ కేంద్రాన్ని సందర్శించి వాటి తయారీ ప్రక్రియను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సీడ్ బాల్స్ తయారు చేసే పద్ధతి, వాటి ద్వారా చెట్ల పెంపకం ఎలా సాధ్యమవుతుందో వివరించారు. అలాగే సంప్రదాయ పద్ధతిలో మట్టి కుండలను తయారు చేసే విధానాన్ని చెర్లగార్లపాడులోని కుండల తయారీ కేంద్రాన్ని చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి సురేష్ గారు,పాఠశాల ఉపాధ్యాయులు నాగేశ్వర రావు, లోకేశ్వరి, ప్రశాంతి, పద్మ, రమణమ్మ,గీత, పాఠశాల ఎకో క్లబ్ సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

## - సంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ భవాని చంద్ర తీర్పు

జహీరాబాద్ మార్చ్ 11 (విజన్ ఆంధ్ర): జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నిందితుడికి సంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు జీవిత ఖైదు శిక్ష విధించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 295/2021 కింద సెక్షన్ 302, 379 ఐపీసీ ప్రకారం కేసు నమోదు చేశారు. నిందితుడు డుబుడం రాములు ఏ బిచి రాములు 2012లో జహీరాబాద్‌కు చెందిన లక్ష్మి అనే మహిళను వివాహం చేసుకున్నాడు. వీరికి సంతానం లేదు. మద్యానికి బానిసైన రాములు తరచూ తన భార్యతో గొడవపడి ఆమెను వేధించేవాడు. దీంతో బాధితురాలు తన తల్లిగారి ఇంటికి వెళ్లి జహీరాబాద్‌లోనే నివసిస్తూ ఉండేది. 2021 డిసెంబర్ 16న సాయంత్రం తన భార్యతో మాట్లాడాలని చెప్పి ఆమెను శివాలయం వద్దకు తీసుకెళ్లిన నిందితుడు అక్కడ గొడవపడి, అనంతరం సమీపంలోని స్మశాన వాటిక వద్దకు తీసుకెళ్లి ఆమె చున్నీతో మెడ బిగించి హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసును విచారించిన సంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ భవాని చంద్ర నిందితుడిని సెక్షన్ 302 ఐపీసీ కింద దోషిగా నిర్ధారించి జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో నెల సాధారణ కారాగార శిక్ష అనుభవించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నిందితుడు డుబుడం రాములు ఏ బిచి రాములు (38), తండ్రి అంజయ్య, వృత్తి కూలి, ఎడకులపల్లి గ్రామం, జహీరాబాద్ మండలం నివాసి. ఈ కేసులో ప్రభుత్వం తరఫున సమర్థవంతంగా వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. శైలజ, మొదటి దర్యాప్తు అధికారి కె. శ్రీకాంత్ (ఎస్ఐ), దర్యాప్తు చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. రాజశేఖర్, చార్జ్ షీట్ దాఖలు చేసిన టి. భూపతి (సీఐ), ప్రస్తుతం జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ వినయ్ కుమార్, ఎస్.ఐ., కోర్టు సిబ్బంది సి.డి.ఓ శివకుమార్, రాజశేఖర్, లైజనింగ్ అధికారి కె. సత్య నారాయణ తదితరులను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందించారు.



## పదవ తరగతి విద్యార్థులు సబ్జెక్టుకు ప్రాధాన్యత ఇవ్వాలి సైకాలజిస్ట్ శ్యాంప్రసాద్

తెలకపల్లి,మార్చి 11 (విజన్ ఆంధ్ర )పదవ తరగతి పరీక్షలకు ప్రిపేరయ్య విద్యార్థులు మార్కుల కన్నా సబ్జెక్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రముఖ సైకాలజిస్ట్ శ్యాంప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్లో పదో తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాధ్యమైనంత వరకు ప్రశాంతంగా ఉండాలని చదివిన దానిని పరీక్షల్లో ప్రజెంటేషన్ చేసే విధంగా సన్నద్ధం కావాలన్నారు. బట్టీ విధానాన్ని మానుకొని సబ్జెక్టు పై అవగాహన పెంచుకోవాలని ఆయన అన్నారు. ప్రస్తుత పరీక్షలలో సబ్జెక్టుల మధ్య నాలుగైదు రోజులు చదువుకునే అవకాశం ఉందన్నారు. అలాంటి అవకాశాన్ని ఎక్కడ నిర్లక్ష్యం చేయకుండా ప్రిపరేషన్ కొనసాగించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు రాములు,సతీష్ గౌడ్, ఆంజనేయులు, మల్లేష్, బీంసాగర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం

### ఎల్లికట్ట గ్రామంలో పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

### తక్షణ సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 11 మార్చి 2026 : కల్వకుర్తి మండలంలోని ఎల్లికట్ట గ్రామానికి చెందిన సరోజనమ్మ అనారోగ్యంతో మరణించగా, ఆమె కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ విషయాన్ని గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలియజేయడంతో స్పందించిన ఉప్పల వెంకటేష్, మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి తమవంతు సహాయంగా తక్షణ ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లికట్ట గ్రామ ఉపసర్పంచ్ బలగం కేశవులు, బీఆర్ఎస్ నాయకులు కంఠం రవి, కృష్ణ, ఆంజనేయులు, జంగిలి, కంఠం కృష్ణ పాల్గొన్నారు.

# వ్యక్తిగత సమస్యను పార్టీకి రుద్దొద్దు -రాయల్ మధు



అనంతపురం మార్చి 11 (విజన్ ఆంధ్ర): తనకు నూరు మొహమ్మద్ కు మధ్య జరిగిన వ్యక్తిగత సమస్యను రాజకీయంగా వాడుకోవడం మంచి పద్ధతి కాదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాయల్ మధు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూర్ మహమ్మద్ తనకు మంచి మిత్రుడని వారి కుటుంబ సభ్యులు కూడా చాలా సేహాభావంతో కలిసిమెలిసి ఉండే వాళ్ళమని అయితే గత రెండు సంవత్సరాల నుంచి నూర్ మొహమ్మద్ చెప్పుడు మాటలు విని తనకు దూరంగా ఉంటూ వచ్చాడని అయినప్పటికీ నూర్ మొహమ్మద్ ను ఒక మిత్రుడు గానే చూసానని రాయల్ మధు తెలిపారు. నూర్ మహమ్మద్ ఇఫ్తార్ విందును ఏర్పాటుచేసి స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను ఆహ్వానించడం జరిగిందని అయితే ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో కాస్త ఆలస్యం అయిందని దీనివల్ల నూర్ మాఎమ్మెల్యే తాను ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు రాడనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను సైతం ఆగ్రహంతో చించి వేయడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని కొందరు రాయల్ మధు అంటే జీర్ణించుకోలేని వ్యక్తులు లేనిపోని ఆరోపణలు చేస్తూ తనను ఒక టార్గెట్ గా చేసి ఇబ్బందులకు గురి చేయాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ రకంగా లేనిపోని ఆరోపణ చేయడం జరిగిందని ఇది మంచిది కాదని రాయల్ మధు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎందువల్ల నూర్ ఆత్మహత్యయత్నం కు ప్రయత్నించాడో తమకు కూడా తెలియదని ఇది చాలా బాధాకరమని రాయల్ మధు విలేకరులకు తెలిపారు. అయితే వైద్యులు నూర్ మహమ్మద్ కు ఎటువంటి ప్రాణాపాయ స్థితి లేదని స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటికి తెలపడంతో తాము చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నామని మధు ఆనందం వ్యక్తం చేశారు. నూర్ మహమ్మద్ కు తాము అన్ని రకాలుగా అండగా ఉంటామని రాయల్ మధు స్పష్టం చేశారు.

# .కేంద్ర ప్రభుత్వ పథకాలు పై అవగాహన కార్యక్రమం

### శ్రీ చైతన్య అకాడమీ మరియు జూనియర్ కాలేజీ, యన్ జి ఓ కాలనీ నందు కేంద్ర ప్రభుత్వ పథకాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

కడప,మార్చి11 (విజన్ ఆంధ్ర) కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, క్షేత్ర కార్యాలయం, కడప ఆధ్వర్యంలో శ్రీ చైతన్య అకాడమీ మరియు జూనియర్ కాలేజీ, యన్ జి ఓ కాలని ,కడప నందు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో
సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ప్రతినిది పి. హరికృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు పేద ప్రజల పాలిట వరాలు అని భారతదేశం లో నాలుగు రకాల కులాలు ఉన్నాయని అవి మహిళలు రైతులు యువత పేదలు అని ఏ రోజైతే ఈ నాలుగు కులాలు కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను సంపూర్ణంగా ఉపయోగించుకుంటాయో ఆ రోజే ప్రపంచ దేశాలు అన్నింటిలో భారతదేశం అగ్రస్థానం లో నిలిచి వికసిత్ భారత్ ని సాధించినట్లని అయన తెలియజేశారు,
అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకొని



తద్వారా మీ యొక్క తల్లిదండ్రులకు చుట్టుపక్కల వారికి తెలియజేసి పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా ఒక వారధి లాగా వ్యవహరించాలని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎం మల్లికార్జున కళాశాల ప్రిన్సిపాలు రమేష్ కరెస్పాండెంట్ మల్లికార్జున రామచంద్ర నాయుడు బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత కు ప్రాధాన్యం, వేధింపులపై డయల్ 100 ఫోన్ చేస్తే బాధితుల ఇంటి నుండే కేసు నమోదు

నడిగూడెం, మార్చి 11 (విజన్ ఆంధ్ర ):
అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గురై ఆర్థికంగా నష్టపోవద్దు
డిజిటల్ మని మార్పిడిలో జాగ్రత్తలు పాటించాలి.
తప్పులు చేసేవారిని సంస్కరించి నేరరహిత సమాజం నిర్మించాలి.
తప్పుడు మార్గంలో నడిచే పిల్లలను తల్లిదండ్రులు హెచ్చరించాలి.
రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలి.
మహిళలను గౌరించే సమాజం మరింత అభివృద్ధి చెందుతుంది.
డ్రగ్స్ మత్తుతో జీవితం నాశనం అవుతుంది, డ్రగ్స్ కు దూరంగా ఉండాలి.
జిల్లా ఎస్పీ కె నరసింహ
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేరరహిత సమాజ నిర్మాణం, పౌరుల బాధ్యత, మహిళల భద్రత, సైబర్ మోసాల నివారణపై ఈరోజు సూర్యాపేట జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో నడిగూడెం మండల పరిధి వల్లాపురం గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు పాల్గొని నేరరహిత సమాజ నిర్మాణం, పౌరుల బాధ్యతకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బినాన్స్, క్రిప్టో కరెన్సీ లాంటి డిజిటల్ మనీ మార్పిడిలో జాగ్రత్తలు పాటించాలని అత్యాశకు వెళ్లి సైబర్ మోసగాళ్లకు చిక్కుకొని సైబర్ నేరాల్లో చిక్కోవద్దని హెచ్చరించారు, డిజిటల్ కరెన్సీ మార్పిడి చేసే విషయంలో అధిక డబ్బు సంపాదించాలనే అత్యాశకు పోయి ఈ ప్రాంతంలో చాలామంది యువత సైబర్ మోసగాళ్ల ద్వారా




డబ్బును పొంది సైబర్ నేరాల్లో చిక్కుకున్నారని తెలిపారు.ప్రస్తుత సమాజానికి డ్రగ్స్ అనే చీడపీడ పట్టిందని ఈ డ్రగ్స్ నిర్మూలించకపోతే సమాజంలో నేరప్రవృత్తి పెరుగుతుందని, పౌరులు డ్రగ్స్ మత్తుకు బానిసలై జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు, ఇలాంటి డ్రగ్స్ ను మన సమాజం నుండి ప్రాలదోలాల్సిన, తొలగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. తప్పులు చేసే వారిని సంస్కరించి నేరరహిత సమాజాన్ని నిర్మూలించాలని అన్నారు. దీనికోసం పోలీసులతో భాగస్వామ్యమై డ్రగ్స్, గంజాయి కి సంభందించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని కోరారు. చాలా మంది యువత చెడు అలవాట్లకు గురవుతున్నారు, పిల్లల నడవడికను తల్లిదండ్రులు గమనించాలి, తప్పుడు మార్గంలో వెళ్లే పిల్లలను తల్లిదండ్రులు మందలించాలి అన్నారు. ప్రేమ ఆకర్షణలకు లోనై పిల్లలు బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు అని తెలిపినారు. అజాగ్రత్తగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి. తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు, రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు, ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలి, సీట్ బెల్ట్ పెట్టుకోవాలి అని కోరారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. రాష్ట్ర పోలీసు ప్రతిష్టాత్మకంగా అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. గ్రామ ప్రజలు రహదారి వినియోగంలో జాగ్రత్తగా ఉండాలి అని కోరారు. మహిళలను గౌరవించే, పూజించే సమాజం అభివృద్ధి చెందుతుంది అన్నారు, మహిళలను గౌరవించాలి అని కోరారు. మహిళల భద్రతకు పోలీసు శాఖ అధిక ప్రాధాన్యం ఇస్తుంది అన్నారు. షి టీమ్స్, పోలీస్ భరోసా టీం పని చేస్తున్నాయి అన్నారు. మహిళల, బాలల రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి మహిళలను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.వేధింపులపై డయల్ 100 కు ఫోన్ చేస్తే పోలీసులు బాధితుల వద్దకు వెళ్ళి ఫిర్యాదు స్వీకరించి బాధితుల వద్దనే కేసు నమోదు చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్, సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ నారాయణ, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, నడిగూడెం ఎస్ఐ అజయ్ కుమార్, మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, కోదాడ ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ రామాచారి, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత, గ్రామ పౌరులు తదితరులు పాల్గొన్నారు.

# ఫేర్వెల్ డేకు హాజరైన ఏరియా జీఎం




నస్పూర్, మార్చి 11 (విజన్ ఆంధ్ర) : సింగరేణి హైస్కూల్ ఫేర్వెల్ డేకు ముఖ్యఅతిధిగా శ్రీరాంపూర్ ఏరియా జిఎం మునిగంటి శ్రీనివాస్ హాజరై పదవ తరగతి విద్యార్థులకు హాల్టికెట్లు అందజేసి 100 శాతం ఫలితాలతో పాఠశాలకు, సింగరేణి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ లోకంలో అన్నింటికంటే శాశ్వతం స్నేహం మాత్రమే అన్నారు. మన బాధ, కష్టంలో, నష్టంలో అందరికంటే ముందు మనకు అండగా నిలిచేది మన స్నేహితులు మాత్రమే అని గుర్తుచేశారు. అలాంటి స్నేహబంధంలో పాఠశాల స్నేహం ఎప్పటికీ మరువలేనిది... టెన్త్, ఇంటర్, డిగ్రీ గ్రూప్లలో టెన్త్ క్లాస్ గ్రూప్తో ఉండే అనుబంధం అన్నింటికంటే మధురమైనది అని తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియా సీసీసీ లోని సింగరేణి హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ ఫంక్షన్కు ఇవాళ ఫేర్వెల్ డే బాగా ఎంజాయ్ చేసి అనంతరం వార్షిక పరీక్షలు బాగా రాసి ప్రతీ విద్యార్థి జీవితంలో బాగా స్థిరపడి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని జిఎం ఆకాంక్షించారు. ఇక నుంచి మీ సొంత ఆలోచనలతో మీరు ముందుకు సాగాలి, పరీక్షలపై భయంతో కాకుండా ప్రణాళిక బద్ధంగా సిద్ధమై మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. స్కూల్ కరస్పాండెంట్(డీవై పీఎం) రాజేష్ ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు పాఠశాలతో తమ అనుబంధాలు నెమరువేసుకొని తొమ్మిదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ తో పాటు, సింగరేణి హైస్కూల్ కరస్పాడెంట్ (డీవై పీఎం) రాజేష్, హెడ్ మాస్టర్ బి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి



నర్సాపూర్ 11 మార్చి (విజన్ఆంధ్ర) మెదక్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రతిమా సింగ్ (ఐఏఎస్) గారిని బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రస్తుత పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపై సుదీర్ఘంగా వారిరువురు చర్చించారు. నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కలెక్టర్ను సుహాసిని రెడ్డి కోరారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో నర్సాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని వారు ఆకాంక్షించారు.

# ఉపాధి హామీని పాత పద్ధతిలోనే కొనసాగించాలి.

**- ముఖా ఆధారిత ఫోటోలతో హాజరు పద్ధతిని రద్దు చేయాలి.**

**- మార్చి 20న కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

చౌటకూర్ మార్చి 11( విజన్ ఆంధ్ర) :- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని, విబిజిరాంజీ చట్టాన్ని, విద్యుత్ చట్టాన్ని,రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు విడనాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ఈ సిపిఎం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో చౌటకూరు మండలం లోని శివం పేట్, చెక్రాల గ్రామలలో సిపిఎం బృందం పర్యటన చేశారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ.. 2005లో కేంద్రంలో యూపీఏ వన్ ప్రభుత్వానికి వామపక్షాల మద్దతు ఇవ్వడం వలన ఉపాధి హామీ చట్టం వచ్చిందని, 2006 నుండి 2014 వరకు ఉపాధి హామీ పనుల వల్ల కూలీలకు ఇబ్బందులు లేకుండా కొనసాగాయని అన్నారు. 2014లో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీని నిర్వీర్యం చేయడం కోసం కుట్రలు పన్నిందని ఆవేదన వ్యక్తం చేశారు.పని ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్ లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కూలీలకు పనిముట్లు ఇవ్వలేదని సమ్మర్ అలవెన్స్ కూడా కట్ చేసిందని దీనికి తోడు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం తీసుకువచ్చి పని ప్రదేశంలో ఐరిష్ తో రెండు పూటల ఫోటోలు తీయాలని, మార్చి 2 నుంచి వ్యక్తిగతంగా ఫోటోలతో హాజరువేయాలని కేంద్ర ప్రభుత్వశీ నిబంధనను పెట్టిందని, కొత్తగా 125 రోజులు పని దినాలు కల్పిస్తామని 3 లక్షల కోట్లు బడ్జెట్ ఇవ్వాల్సింది పోయి 95 వేల కోట్లు బడ్జెట్ పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు కేటాయించాల్సింది పోయి 60 శాతం కేటాయిస్తానని, రాష్ట్ర ప్రభుత్వాలపై 40 శాతం నిధుల భారాన్ని మోపి ఉపాధిని ఎత్తేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని అన్నారు. 6 వారాల బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో గ్రామ కార్యదర్శులు మంచినీళ్లను ఏర్పాటు చేయాలని జీవోలు ఉన్నప్పటికీ గ్రామ కార్యదర్శులు పట్టించుకోవడంలేదని వెంటనే మంచినీటిని సరఫరా చేయాలని అన్నారు. వికలాంగులకు సపరేటు గ్రూపులను తయారు చేసి వారికి తక్కువ పనితో కూలీని చెల్లించాల్సింది పోయి అందర్నీ కలిపి పనిలో పెట్టడం కరెక్ట్ కాదని అన్నారు. ఉపాధి హామీని రక్షించుకునే ఉద్యమంలో కూలీలందరరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి అశోక్,నాయకులు గంగారాం, ఉపాధి కూలి లు పాల్గొన్నారు

# స్పీకర్ నిర్ణయం అసెంబ్లీ చరిత్రలో చీకటిరోజు

**-- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య**



స్టేషన్ ఘన్పూర్, మార్చి 11, (విజన్ ఆంధ్ర) : ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ తీసుకున్న నిర్ణయం అసెంబ్లీ చరిత్రలో చీకటి రోజుగా మిగిలిపోతుందని తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య తీవ్రంగా అన్నారు. బుదవారం స్టేషన్ ఘన్పూర్ పట్టణంలోని తన నివాసంలో డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్యాన్ని పాతిపెట్టినట్లేనని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాసి ఇచ్చిన స్క్రిప్ట్ను మాత్రమే స్పీకర్ చదివినట్లుగా వ్యవహరించారని విమర్శించారు. పది సంవత్సరాలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన అవకాశాలతో రాజ్యాంగ పదవులు అనుభవించి, ఇప్పుడు ఆయనను విమర్శించడం నైతికతకు విరుద్ధమని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సమయంలో పార్టీ మారిన వారిని చట్టబద్ధంగా సీఎల్పీ విలీన ప్రక్రియ ద్వారా చేర్చుకున్నారని, కానీ ఎవరి ఇంటికీ వెళ్లి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించలేదని తెలిపారు. పెద్ద పెండ్యాల సభలో కాంగ్రెస్ పార్టీలో చేరానని చెప్పిన కడియం శ్రీహరి మరోసారి కాంగ్రెస్తో కలిసి పని చేస్తున్నానని చెప్పడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. కడియం శ్రీహరికి నిజంగా నైతిక విలువలు ఉంటే బిఆర్ఎస్ కండువా కప్పుకుని స్టేషన్ ఘన్పూర్ లో అడుగు పెట్టాలని రాజయ్య సవాల్ విసిరారు. చట్టసభ నుంచి తప్పించుకున్న కడియం శ్రీహరి రాజ్యాంగంపై నమ్మకం ఉంటే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో రాజ్యాంగం, చట్టసభలు, కోర్టులపై తమకు సంపూర్ణ నమ్మకం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వపు రాజకీయాలు ఎక్కువ కాలం కొనసాగవని డాక్టర్ రాజయ్య అన్నారు.

# మున్సిపల్ బడ్జెట్ ని సద్వినియోగం చేసుకొని పాలకవర్గం అభివృద్ధి చేయాలి



అధికారులు సమన్వయంతో పనులు చేయాలని అన్నారు. పట్టణ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను స్థానిక పార్లమెంటు సభ్యులతో కలిసి తీసుకువస్తామని వాటిని పట్టణ అభివృద్ధికి సరిగా ఉపయోగించి, పట్టణ ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా మరియు భవిష్యత్తు తరాలు స్వచ్ఛమైన వాతావరణంలో జీవించేలా పచ్చదనం, పారిశుధ్య కార్యక్రమాలు ప్రభావవంతంగా నిర్వహించాలని సూచించారు. హుస్నాబాద్ పట్టణానికి చుట్టూ నలభై, యాభై కిలోమీటర్ల దూరంలో ఇతర జిల్లాల కేంద్రాలు ఉన్నాయని విద్యా, వైద్యం, ఆరోగ్యం తదితర అవసరాల కొరకు అక్కడికి వెళ్లకుండా స్థానికంగానే ప్రభుత్వం ఆయా సౌకర్యాలను కల్పిస్తుందని, వాటితో పాటు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల వలన స్థానికంగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పెరిగాయని వాటిని పట్టణ ప్రజలు ఉపయోగించుకునేలా చూడాలని అన్నారు. పట్టణ అభివృద్ధికి వచ్చే బడ్జెట్లో మరింత నిధులు నిధులు పెరిగేలా అవకాశం రావాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్,హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**బంజారాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది**

బంజారాల అభివృద్ధి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో స్థానిక బంజారా భవన్లో శ్రీశ్రీశ్రీ సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ఆచార సంప్రదాయాలను పాటిస్తూ యూనిటీగా ఉంది ఆదర్శంగా నిలుస్తున్న బంజారాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. సుమారు 12 కోట్ల బంజారాలలో ఎక్కడున్నా ఒకే భాష సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ ఐక్యంగా జీవించడం గొప్ప విషయం అని అభినందించారు. వచ్చే సంవత్సరం సేవాలాల్ ఉత్సవాలను హుస్నాబాద్ బంజారా భవన్ లో అధికారకంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా కుల పెద్దలు మహిళలు మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ బంక చందు మాజీ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య ఆత్మ కమిటీ చైర్మన్ జంగపల్లి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ స్వాముల రాస్తారోకో...

బోధన్, మార్చి 11(విజన్ ఆంధ్ర) : బోధన్ నియోజకవర్గం ఎడపల్లి మండల కేంద్రంలోని మంగల్ పాడ్ చౌరస్తా లో హనుమాన్ స్వాములు రాస్తారోకో చేపట్టారు. మంగల్ పాడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన 10వ తరగతి విద్యార్థి హనుమాన్ మాల దారణ తో పాఠశాల కు హాజరయ్యాడు. దీంతో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు ఆ విద్యార్థిని ఉద్దేశించి కించపరిచేలా మాట్లాడారని ఆరోపిస్తూ బుధవారం మంగల్ పాడ్ చౌరస్తా వద్ద హనుమాన్ మాలదారులు నిరసన తెలుపుతూ ఆందోళన నిర్వహించారు. తక్షణమే ఉపాధ్యాయురాలిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వేం నరేందర్ రెడ్డి నీ కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూరు మార్చ్ 11( విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రం నుండి నూతనంగా రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులుగా గెలుపొందిన వేం నరేందర్ రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి శు భాకాంక్షలు తెలిపినారు. గతంలో మహబూబాబాద్ ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి సేవలు కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకునిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సలహాదారుడుగా అందరికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని రాజ్యసభ సభ్యునిగా కూడా విజయవంతంగా సేవలు అందించి రాష్ట్ర అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి ఆకాంక్షించారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలి: జైపాల్ నాయక్



చౌటకూర్ మార్చి 11( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మడలం బొమ్మరెడ్డి గూడెం గ్రామంలో విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్ పంపిణీవిద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని, అప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోగలుగుతారని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, బొమ్మరెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్ అన్నారు. చౌటకూర్ మండలం బొమ్మరెడ్డి గూడెం గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్ అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, విద్యతోనే గుర్తింపు వస్తుందని చెప్పారు. పదో తరగతిలో మంచి మార్కులు సాధించాలని తెలియజేశారు. ఎనిమిదో వార్డు సభ్యురాలు స్రవంతి గణపతి ఆధ్వర్యంలో, బూమ్ రెడ్డి గారి బాల్ రెడ్డి జ్ఞాపకార్థంగా ఎగ్జామ్స్ ప్యాడ్సను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రజిని గోపాల్, విశ్రాంత జిల్లా అధికారులు ఖోల విట్టల్, గోవింద్ రావు, మెదక్ జిల్లా ఎక్సైజ్ డి టి ఎఫ్ సి ఐ గోపాల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు నాయక్, బాల్సింగ్, మాజీ సర్పంచ్ మమత రఘునాయక్, వార్డు సభ్యులు గోపాల్, సుభాష్, మేనక గణేష్, విగేష్, బాబులాల్, శివాజీ, కిట్టు, ఉపాధ్యాయులు బాబ్య విగేష్, రవి మొదలైనవారు పాల్గొన్నారు.

## తొర్రూరు మస్జిద్ కమిటీని ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్

### అధ్యక్షులుగా మహమ్మద్ . అబ్దుల్ అలీమ్.

### ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ అమీర్.



తొర్రూర్ మార్చ్ 11 ( విజన్ ఆంధ్ర) మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక జమా మస్జిద్ కమిటీని తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ప్రకటించడంజరిగింది. అధ్యక్షుడి గామ హమ్మద్ అబ్దుల్అలీమ్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ మౌలానా పాషా,మహమ్మద్ షబ్బీర్ అలీ, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్అమీర్,కోశాధికారిగా మహమ్మద్ గౌస్ మైనోద్దీన్ కమిటీ మెంబర్స్ గా మమ్మద్ యాకుపాషా, ఎస్డి చాంద్ పాషా, మహమ్మద్ అబ్దుల్ గని, మహమ్మద్ ఎజాజ్, మహమ్మద్ అమీనుల్ ఇస్లాం, మహమ్మద్ సలామ్ పాషాలను ప్రకటించినట్లు నియామక పత్రాన్ని మహబూబాబాద్ జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ నజీముద్దీన్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అలీమ్, ఉపాధ్యక్షుడు మౌలానా పాషా, ప్రధాన కార్యదర్శి అమీర్లు సంయుక్తంగా మాట్లాడుతూ తొర్రూర్ జమా మస్జిద్ కమిటీని ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్, సిఈవోకు, మహబూబాబాద్ జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ నజీముద్దీన్ కి కమిటీ పక్షాన ధన్యవాదాలు తెలియజేసుకుంటూ మస్జిద్ అభివృద్ధి కొరకు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని పేర్కొంటూ జమా మస్జిద్కుసంబంధించిన వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యతను కల్పిస్తూ పట్టణ మరియు మండలంలోని ముస్లిం సోదరుల సంక్షేమం కోసం స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహాయ సహకారాలతో కృషి చేస్తామని తెలుపుతూ ముస్లిం సోదరులందరికీ కలుపుకొని ముందుకు వెళ్దామని అంటూ కమిటీ ఏర్పాటుకు పూర్తి సహకారం అందించిన స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డికి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు ధన్యవాదాలుతెలుపుతున్నామని అన్నారు. అదేవిధంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆర్టీసీ డ్రైవర్ షేక్ యాకూబ్ పాషా కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ అతని కుటుంబానికి కమిటీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.

## కేసీఆర్ క్షమాపణ చెప్పు ... రాజీనామా చేస్తా...

### -- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 11, (విజన్ ఆంధ్ర) : కేసీఆర్ స్వయంగా తెలంగాణలో రాజకీయ వ్యవస్థను భ్రాష్టుపట్టించాను, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి తప్పు చేశానని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెబితే ఆ మరుక్షణమే రాజీనామా చేసి ప్రజా క్షేత్రంలోకి వెళ్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సవాల్ విసిరారు. తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పకపోతే మా రాజీనామాల గురించి మాట్లాడే అర్హత మీకు లేదని అన్నారు. పార్టీ ఫిరాయింపులపై దాఖలైన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను డిస్మిస్ చేస్తూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. పార్టీ ఫిరాయింపుల పిటిషన్ లు చట్ట బద్ధం కావని, అసలు అనర్హత పిటిషన్ కు అర్హత లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నియామవళి ప్రకారం పార్టీ ఫిరాయింపుకు పాల్పడితే ఆ సభ్యునికి షోకాజ్ నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని తెలిపారు. అలా నాకు ఎలాంటి షోకాజ్ నోటీసులు ఇవ్వలేదని, వివరణ తీసుకోలేదని పేర్కొన్నారు. పార్టీ విప్ ఏనాడూ దిక్కరించలేదని వెల్లడించారు. కేసీఆర్ ఇప్పటి వరకు పార్టీ ఫిరాయింపులపై మాట్లాడలేదని, పార్టీ పరంగా కేసీఆర్ ఎందుకు పిటిషన్ వేయలేదని ప్రశ్నించారు. శాసనసభా సమావేశాలలో కేటీఆర్ మా సభ్యుల సంఖ్య 38 అందుకు తగ్గట్లుగా మాకు సమయం ఇవ్వండని స్పీకర్ ను అడిగినట్లు తెలిపారు. మాపై అనర్హత వేటు వేయాలని పిటిషన్ ఇచ్చి బిఆర్ఎస్ ఎల్ పికి నెలకు 5వేల రూపాయలను మా జీతం నుండి సభ్యత్వ రుసుము తీసుకుంటున్నారని పేర్కొన్నారు. 2014 నుండి 2023వరకు కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో ఎన్ని రాజకీయ పార్టీల నుండి ఎంత మంది ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. అసలు పార్టీ ఫిరాయింపులకు పాత్రదారులు, సూత్రదారులు మీరేనని అన్నారు. 36మంది ఎమ్మెల్యేలను చేర్చుకొని పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడమే కాకుండా పార్టీ మారిన ఇద్దరు ఎమ్మెల్యేలను మంత్రులను చేసిన చరిత్ర మీదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీలు ఉండకూడదని శాసనసభా పక్షాలను సైతం పార్టీలో విలీనం చేసుకున్నారని విమర్శించారు. అయినా కేటీఆర్ సుద్దపూస లెక్క మాట్లాడుతున్నాడని ఏద్దేవా కడియం చేశారు.

## కుత్బుల్లాపూర్‌లో ఘనంగా "ఈద్ కా తోఫా" పంపిణీ

### రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకునేలా ముస్లిం కుటుంబాలకు దుస్తులు, నిత్యావసర వస్తువుల పంపిణీ -- కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, మార్చి 11 (విజన్ ఆంధ్ర): రంజాన్ పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ముస్లిం సోదరులకు తోడ్పాటు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న "ఈద్ కా తోఫా" (రంజాన్ కానుక) పథకం పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అంబేద్కర్ నగర్‌లో ఉన్న జామా మసీద్–ఎ–మొహమ్మదియా ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై, మసీదుల ద్వారా గుర్తించిన అర్హులైన ముస్లిం కుటుంబాలకు ఈద్ కా తోఫాలను పంపిణీ చేశారు. ఇందులో దుస్తులు మరియు ఇతర నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదరభావం, సహనం మరియు సేవా భావానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. పేద మరియు అవసరమైన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈద్ కా తోఫా పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె. ఎం. గౌరీష్, డివిజన్ అధ్యక్షుడు ఎం.డి. జాకీర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, మన్నే రాజు, బేకు శ్రీనివాస్, బుయ్యని శివ కుమార్, కయ్యూమ్, జెస్సి పాల్, ప్రదీప్, కుమార్, ప్రవీణ్, సురేందర్, రమేష్, అక్బర్, సిద్ధనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు సుజాత, సుజాత యాదవ్, అరుణ తదితరులు పాల్గొన్నారు.





ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి వరంగల్ జిల్లా

గురువారం, మార్చి 12 - 2026




### రోగులకు మెరుగైన ..

# సేవలందించాలి..




- కలెక్టర్ సత్యశారద -ప్రజాపాలన ప్రగతి ప్రణాళిలో సంగెం పీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్

మరియాపురంలో జరిగే ప్రజా ప్రతినిధుల శిక్షణకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

2లో

### కొమ్మాల జాతరకు ..

# రూ. 21లక్షల ఆదాయం

-జాత విజయవంతానికి కృషి చేసి న వారికి కృతజ్ఞతలు : ఈ వో ప్రసాద్

3లో



### కేసీఆర్‌కు క్షమాపణ చెప్పే ..

# ధైర్యం ఉందా ..

**ఫిరాయింపుల అసలు సూత్రధారి కేసీఆర్‌యే..**

**ముందుగా తెలంగాణ**

**ప్రజలకు క్షమాపణ చెప్పాలి**



ఆయనకు రాజీనామాలపై
మాట్లాడే హక్కు లేదు

స్పీకర్ తీర్పును తాను స్వాగతిస్తున్నాను

బిఆర్ఎస్ పార్టీ నియామవళి ప్రకారం షోకాజ్ నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలి

నైతిక విలువలు కేవలం కడియం కేనా...కేసీఆర్ కు వర్తించావా?

అసలు కేసీఆర్, కేటీఆర్‌లకు నైతిక విలువలు లెవా?: స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

2లో

# రోగులకు మెరుగైన సేవలు అందించాలి

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో సంగెం పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

**వరంగల్ / సంగెం, మార్చి 11(విజన్ ఆంధ్ర):** ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా వరంగల్ జిల్లా సంగెం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణం, వార్డులు, పరిసర ప్రాంతాల పరిశుభ్రతను కలెక్టర్ పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాలపై ఆరా తీశారు. ఆసుపత్రి పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, రోగులకు మెరుగైన సేవలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వైద్య సిబ్బంది సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. అవసరమైన సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసు కువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబ శివరావు, సంగెం మెడికల్ ఆఫీసర్, తహసీల్దార్ రాజ్‌కుమార్ ఎంపీడీఓ అధికారులు పాల్గొన్నారు.




# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికపై ప్రజాప్రతినిధుల శిక్షణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**కలెక్టర్ డా. సత్య శారద**

**వరంగల్ / గీసుగొండ, మార్చి11(విజన్ ఆంధ్ర):** ఈ నెల 12న నిర్వహించనున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై ప్రజాప్రతినిధులకు ఇచ్చే శిక్షణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం గీసుగొండ మండలంలోని మరియాపురం గ్రామంలో ఉన్న ఎస్.ఎస్. ఫంక్షన్ హాల్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు నిర్వహించనున్న ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణకు హాజరయ్యే స్థానిక ప్రజాప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా



తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. శిక్షణకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, ప్రదర్శన సామగ్రి (మెటీరియల్) ముందుగానే సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 12వ తేదీ (గురువారం) ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించనున్న ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో వరంగల్ జిల్లాలోని సర్పంచులు, నర్సంపేట మరియు వర్ధన్నపేట మున్సిపాలిటీల చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు, అలాగే జి.డబ్ల్యు.ఎం.సి పరిధిలోని కార్పొరేటర్లు పాల్గొననున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల పాటు షెడ్యూల్ ప్రకారం నిర్వహించనున్న వివిధ కార్యక్రమాలపై జిల్లా అధికారులు మరియు నిష్ణాతులైన మాస్టర్ ట్రైనర్లు ప్రజాప్రతినిధులకు సమగ్ర అవగాహన కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రజాప్రతినిధులు శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరై, అందించే అవగాహనను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డీపీఓ కల్పన, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, తహశీల్దార్లు రియాజొద్దీన్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు క్షమాపణ చెప్పే ధైర్యం ఉందా?

**స్టేషన్ ఘన్ పూర్ మార్చి11(విజన్ ఆంధ్ర) :** తెలంగాణలో రాజకీయ వ్యవస్థను భ్రష్టుపట్టించానని మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రజలకు క్షమాపణ చెబితే తాను ఆ మరుక్షణమే తన పదవికి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి వెళ్తానని మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సవాల్ విసిరారు. బుధవారం ప్రకటనలో స్పీకర్ తీర్పును స్వాగతిస్తూ ఆయన మాట్లా డారు. గతంలో కేసీఆర్ చేసిన చర్యలు తప్పని భావిస్తే తెలంగాణ ప్రజ లకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పే ధైర్యం కేసీఆర్‌కు ఉందా అని ప్రశ్నించారు.

క్షమాపణ చెప్పకపోతే తమ రాజీనామాల గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదని స్పష్టం చేశారు. 2014 నుండి 2023 వరకు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇతర రాజకీయ పార్టీల నుండి ఎన్ని మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్నారో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.

పార్టీ ఫిరాయింపులకు పాత్రధారులు, సూత్రధారులు కేసీఆర్‌నే అని ఆరోపించారు. 36 మంది ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకొని పార్టీ మార్పులను ప్రోత్సహించడమే కాకుండా, పార్టీ మారిన ఇద్దరు ఎమ్మెల్యేలకు మంత్రిపదవులు కూడా ఇచ్చిన చరిత్ర ఉందన్నారు. తెలంగాణలో ఇతర రాజకీయ పార్టీలు ఉండకూడదనే ఉద్దేశంతో శాసనసభాపక్షాలను సైతం పార్టీలో విలీనం చేసుకున్నారని విమర్శించారు.

అయినా కేటీఆర్ సుద్దపూసలా మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు.

### స్పీకర్ తీర్పును స్వాగతిస్తున్నా:

పార్టీ ఫిరాయింపులపై దాఖలైన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను డిస్మిస్ చేస్తూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. పార్టీ ఫిరాయింపులపై దాఖలైన పిటిషన్లు చట్టబద్ధం కావు. అసలు అనర్హత పిటిషన్‌కే అర్హత లేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నియామవళి ప్రకారం పార్టీ ఫిరాయింపుకు పాల్పడిన సభ్యునికి ముందుగా షోకాజ్ నోటీసు జారీ చేసి వివరణ కోరాల్సి ఉంటుంది. అయితే తనకు ఎలాంటి షోకాజ్ నోటీసు ఇవ్వలేదు.

> ఫిరాయింపుల అసలు సూత్రధారి కేసీఆరే
>
> ముందుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
>
> ఆయనకు రాజీనామాలపై మాట్లాడే హక్కు లేదు
>
> స్పీకర్ తీర్పును తాను స్వాగతిస్తున్నాను
>
> బిఆర్ఎస్ పార్టీ నియామవళి ప్రకారం షోకాజ్ నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలి
>
> నైతిక విలువలు కేవలం కడియం కేనా...కేసీఆర్ కు వర్తించావా?
>
> అసలు కేసీఆర్, కేటీఆర్‌లకు నైతిక విలువలు లెవా?:
>
> స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వివరణ కూడా తీసుకోలేదన్నారు..తాను ఎప్పుడూ పార్టీ విప్‌ను దిక్కరించలేదని వెల్లడించారు. పార్టీ ఫిరాయింపుల అంశంపై కేసీఆర్ ఇప్పటివరకు మాట్లాడలేదు. పార్టీ తరపున ఆయన ఎందుకు పిటిషన్ వేయలేదని ప్రశ్నించారు. శాసనసభ సమావేశాల్లో కేటీఆర్ తమ సభ్యు ల సంఖ్య 38 అని చెప్పి అందుకు అనుగుణంగా సమయం ఇవ్వాలని స్పీకర్‌ను కోరారని తెలిపారు. మరోవైపు తమపై అనర్హత వేటు వేయాల ని పిటిషన్ పెట్టినప్పటికీ, బీఆర్ఎస్ ఎల్పీకి నెలకు రూ.5 వేల చొప్పున తమ జీతం నుండి సభ్యత్వ రుసుము తీసుకుంటున్నారని కడియం శ్రీహరి పేర్కొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**
**కలెక్టర్ సత్య శారద**
**ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్**

**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి11(విజన్ ఆంధ్ర) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వరంగల్ కలెక్టర్ సత్య శారద అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యక్రమంపై జిల్లాలోని ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు గురువారం గీసుగొండ మండలం మరియపురం గ్రామంలోని ఎస్ఎస్ గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కోసం జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ సత్య శారద బుధవారం జిల్లా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సమావేశ ప్రాంగణం,పార్కింగ్, తాగునీరు,కూర్చోవడానికి ఏర్పాట్లు తదితర సౌకర్యాలను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు,ముఖ్య ప్రజాప్రతినిధులు,ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. జిల్లాలోని సర్పంచులు,మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లకు 99 రోజుల ప్రగతి ప్రణాళికపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.



సంబంధిత ప్రజా ప్రతినిధులు,అధికారులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా యంత్రాంగం కోరింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి,వైవి గణేష్, సీఈఓ రాంరెడ్డి,డిపిఒ కటకం కల్పన,సాంబశివ రావు, తహసిల్దార్లు ఎండి రియాజుద్దీన్, రాజ్ కుమార్,డిఎల్పిఒ రాజీవ్ కుమార్,ఎంపీడీఓలు వి.కృష్ణవేణి, అరుంధతి,శ్రీనివాస్ రావు, కిషన్, శంకర్,ఎంపీఓ పాక శ్రీనివాసులు, శేషంజన్ స్వామి, శ్రీధర్,ప్రకాష్, రవి,ఏపిఒ చంద్రకాంత్,ఆర్ఐ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మాల జాతరకు రూ.21,22,410/- ఆదాయం

**జాతర విజయవంతానికి కృషి చేసిన వారందరికి కృతజ్ఞతలు : ఈవో ప్రసాద్**

**వరంగల్/ గీసుగొండ మార్చి11(విజన్ ఆంధ్ర) :** కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతరకు ఈ సంవత్సరం 21,22,410/- రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ ప్రసాద్ తెలిపారు. మండలంలోని కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జాతర ముగియడంతో బుధవారం దేవాలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖ పరిశీలకులు డి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులతో హుండీల లెక్కింపు నిర్వహించారు. జాతరకు వచ్చిన భక్తులు హుండీలో వేసిన కానుకలను లెక్కించగా ఆదాయము రూ.13,39,710/- రాగా, శీఘ్ర దర్శనం రూ.100/- టికెట్ ద్వారా 2,29,000/-, 50 రూపాయల ప్రత్యేక దర్శనం టికెట్ ద్వారా 3,61,200/-, కేశఖండనం ద్వారా 72,500/-, అష్టోత్తరాలు ద్వారా 1,20,000/- రూపాయలు, మొత్తంగా రూ.21,22,410/- రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ ప్రసాద్ తెలిపారు. జాతర ఉగాది వరకు కొనసాగనుండగా మరింత ఆదాయం సమ కోరుతుందని ఈఓ ఆశాభావం వ్యక్తం చేశారు. జాతర విజయవంతం కోసం సహకరించిన



అధికారులకు ప్రజాప్రతినిధులకు భక్తులకు ఈఓ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు,ఆలయ ప్రధాన అర్చకులు కాందారి రామాచార్యులు,కొమ్మాల సర్పంచ్ కన్నెబోయిన యమునా ప్రవీణ్ యాదవ్, సూర్య తండా సర్పంచ్ రాఘవేంద్ర ఉత్సవ కమిటీ చైర్మన్ వీరాటి రవీందర్ రెడ్డి, డైరెక్టర్లు మోర్తాల రాజు,లడె రాజేశ్వర రావు,కాందారి సంతోష్,దుకిరే వినయ్,మండ రమేష్, బాధావత్ రమేష్,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని మహిళా మృతి



**పర్వతగిరి మార్చి 12 విజన్ ఆంధ్ర ):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని చౌటపల్లి గ్రామంలో ఎల్లమ్మ పండుగ కార్యక్రమానికి వచ్చి ఫ్యానుకు ఉరివేసుకొని మరణించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలి కూతురు అశ్విని 30 సంవత్సరాలు 10 సంవత్సరాల క్రితం వివాహం జరగగా, ఇరువురు భార్యాభర్తల మధ్య మనస్పర్థలు వచ్చి విడిపూవుగా మృతురాలి కూతురికి భరణం కింద అల్లుడు 40 లక్షలు ఇవ్వగా, ఇట్టి డబ్బులు తీసుకొని కూతురు అశ్విని ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఎటు వెళ్లిపోయింది దీనివల్ల తన పరువు పోయిందని, తరచూ బాధపడుతూ మృతురాలు మనోవేదనకు గురై 11 3 2026 రోజున ఉదయం 6 గంటలకు చౌటపల్లి గ్రామంలో తన బంధువుల ఇంట్లో ఎల్లమ్మ దేవుని పెట్టుకున్న కార్యక్రమానికి హాజరై పరువు పోయిందని తనుకు ఉరివేసుకొని మృతి చెందిందని పోలీసులు తెలిపారు. మృతురాలి భర్త కొంగ మల్లయ్య ఫిర్యాదు మేరకుఫిర్యాదు దారునీ వద్దకే వెళ్లి పిటిషన్ తీసుకొని ఆన్ సైట్ ఎఫ్ ఐ ఆర్ ద్వారా కేసు నమోదు చేయడామైనదని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై తెలిపారు.



# మృతుల కుటుంబాలకు పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

**పర్వతగిరి, మార్చి 11 ( విజన్ ఆంధ్ర ):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని చౌటపల్లి గ్రామానికి చెందిన మట్టపల్లి ఉపేంద్ర దశదిన కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపేంద్ర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వంగాల వెంకటేశ్వర్లు గారి తండ్రి వంగాల రామారావు అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో, ఎమ్మెల్యే నాగరాజు వారి నివాసానికి వెళ్లి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక సర్పంచ్ మట్టపెల్లి వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగంపెల్లి కుమార్ రావు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తూర్పు తండా అంగన్వాడి సెంటర్‌ను సందర్శించిన అంగన్‌వాడీ కమిటీ చైర్మన్ బానోత్ దశరథ్ నాయక్



**పర్వతగిరి, మార్చి 11 ( విజన్ ఆంధ్ర) :** పర్వతగిరి మండలం తూర్పు తండా లోని అంగన్వాడి సెంటర్‌లో నూతన కమిటీ అంగన్వాడి చైర్మన్ బానోత్ దశరథ్ నాయక్ ఎన్నిక నిర్వహించడం జరిగింది. అలాగే అంగన్వాడి సెంటర్‌లో నిల్వ ఉన్న పౌష్టికాహార సరుకులను కూడా తూర్పు తండా సర్పంచ్ మరియు అంగన్వాడి చైర్మన్ దశరథ్ నాయక్ బానోత్ పరిశీలించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తూర్పు తండా సర్పంచ్ మరియు అంగన్వాడి చైర్మన్ దశరథ్ నాయక్ బానోత్ , పంచాయతీ కార్యదర్శి జి.డి. యాకయ్య , పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామరాజు , పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ ఝాన్సీ , అంగన్వాడి టీచర్ శారద , సహాయకురాలు అనురాధ , ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, కమిటీ సభ్యులు, ఏ ఎన్ సి మరియు పి ఎన్ సి మహిళలు, అలాగే గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల ప్రవేశాల కోసం వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి

### పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఎ. బిక్షపతి

**పర్వతగిరి, మార్చి 11 ( విజన్ ఆంధ్ర ):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కొరకు ప్రక్రియ మొదలైందని పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ బిక్షపతి తెలిపారు. ఈ విద్యా సంవత్సరం మూడవ తరగతి



చదువుతున్న విద్యార్థులు క్రీడా పాఠశాలల్లో 4వ తరగతిలో ప్రవేశాల కోసం tgss.telangana.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు. సెప్టెంబర్ 1 2017నుండి 31 ఆగస్ట్ 2018 మధ్య జన్మించిన బాల బాలికలు మాత్రమే అర్హులు అని తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొనుటకు ఈ నెల 12 చివరి తేదీ అని తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు మాత్రమే మండల స్థాయిలో ఈ నెల 16 న ఆర్ డి ఎఫ్ కల్లెడ పాఠశాలలో వివిధ కేటగిరీలలో క్రీడలు నిర్వహించి ఎంపికలు చేయడం జరుగునని తెలిపారు. అప్లై చేసిన విద్యార్థులు ఉదయం 9 గంటలకు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు.

# సిద్ధాంతమే పునాది.. కార్యకర్తలే మన బలం





–బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.

**వరంగల్ /పర్వతగిరి మార్చి 11(విజన్ ఆంధ్ర) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో నిర్వహించిన "పండిత్ దీన్ దయాళ్ ప్రశిక్షణ మహా అభియాన్" మండల స్థాయి శిక్షణా శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి మొదటి కాలంశాన్ని ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఈ సందర్భంగా కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ.. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారు అందించిన ఏకాత్మ మానవవాద సిద్ధాంతమే మన మార్గదర్శి. వ్యక్తి, సమాజం మరియు దేశం పరస్పర అనుసంధానంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యం, సమాజంలో చిట్టచివరి వ్యక్తికి ఫలాలు అందాలనే 'అంత్యోదయం' లక్ష్యంగా మన ప్రతి నిర్ణయం ఉండాలి. కార్యకర్త – సమాజ వారధి: కార్యకర్త అంటే కేవలం ఓట్లు సేకరించే వ్యక్తి కాదు; సమాజంలో విలువలను ప్రతిష్ఠించే ఒక చైతన్య శక్తిగా మారాలి. క్రమశిక్షణ, సిద్ధాంత నిబద్ధత, మరియు సామాజిక బాధ్యత అనే ఈ మూడే మన పార్టీని బలంగా నిలబెట్టే స్తంభాలని, పార్టీ నిర్మాణం కేవలం ఒక రాజకీయ వ్యవస్థ కాదు, అది ఒక చైతన్యవంతమైన ఆలోచనా ధార. సిద్ధాంత స్పష్టతతో, సేవాభావంతో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త నడుం బిగించాలి. సిద్ధాంత బలం ఎక్కడ ఉంటే.. స్థిరమైన విజయం అక్కడే సాధ్యమవుతుందని నాయకులకు, కార్యకర్తలకు వివరించారు. పాశ్చాత్య విధానాల కంటే భారతీయ మూలాలను అర్థం చేసుకుని, ఆత్మనిర్భర భారత్ (స్వావలంబన) దిశగా పయనించాలని ఆయన బోధించారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రశిక్షణ ట్రోలి మెంబర్ పాకనాటి దామోదర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, జిల్లా కార్యదర్శి రాయబారపు కుమారస్వామి, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్, రాష్ట్ర నాయకులు హర్కవత్ వినోద్ మాజీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు బత్తిని దేవేందర్ జాటోత్ రవి మండల అధ్యక్షులు గొల్లపల్లి సంతోష్ కుమార్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి సేవలో దర్శనం చేసుకున్న తెలంగాణ ఉద్యమ కళకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి కుటుంబసభ్యులు

**ఐనవోలు, మార్చి 11(విజన్ ఆంధ్ర ):** వరంగల్ జిల్లాలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం అయినవోలు నందు బుధవారం ఉదయం 9 గంటలకు తెలంగాణ ఉద్యమ కళకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి ఎల్ల పోశెట్టి కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి పట్నాలు వేసి బోనాలు చెల్లించారు. తధానంతరం స్వామి వారి సన్నిధిలో ఎల్ల పోశెట్టి సరిత మనవరాలు బుడిగే అక్షయ దీపికలతో కలిసి మొక్కలు చెల్లించుకున్నారు తరువాత ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కళాకారులు దక్షిణ తెలంగాణ కళాకారుల విభాగం కన్వీనర్ నంది అవార్డు గ్రహీత వెన్నమల్ల వెంకటేష్ ఉమ్మడి వరంగల్ జిల్లా కళాకారుల విభాగం కన్వీనర్ పాలేటి రమేష్ హనుమకొండ జిల్లా కన్వీనర్ నాగుల సుధాకర్ వరంగల్ జిల్లా కన్వీనర్ పాలేటి రాజు ఘనపూర్ నియోజకవర్గ కన్వీనర్ గబ్బిట కృష్ణ షార్ట్ ఫిలిం హీరో ప్రశాంత్ తదితరులు పాల్గొని తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి ఎల్ల పోశెట్టి గారికి ఘనంగా సన్మానించడం జరిగింది తదనంతరం దక్షిణ తెలంగాణ కళాకారుల విభాగం కన్వీనర్ నంది అవార్డు గ్రహీత వెన్నమల్ల వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ఎలక్షన్ మెనీ ఫోస్ట్ లో తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ ఉద్యమ కళాకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అయినవోలు మల్లికార్జున స్వామి వారికి పూజలు చేయడం మాకు సంతోషకరమైన విషయం అని చెప్పారుఅనంతరం కళాతపస్వి యెల్ల పోశెట్టి గారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర చాలా గొప్పదని తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో ఇచ్చిన హామీలను తెలంగాణ ఉద్యమకారులకు కళాకారులకు కచ్చితంగా నెరవేర్చాలని కోరడం జరిగింది నేను వరంగల్ జిల్లాకు రాగానే నన్ను స్వాగతిస్తూ సన్మానం చేసిన మా ఉమ్మడి వరంగల్ జిల్లా కళాకారులకు ధన్యవాదాలు అని తెలుపుతున్నారు .



# పేదల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి...

## బాధిత కుటుంబానికి రూ.5,00,000/-ల కాపీని అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హన్మకొండ,మార్చి 11 ( విజన్ ఆంధ్ర ):**హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని అర్వపల్లి గ్రామానికి చెందిన మంచాల కమల అనారోగ్య సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో అతనికి చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఫ్) నుంచి మంజూరైన రూ. 5,00,000/- (ఐదు లక్షల రూపాయలు) విలువైన గాజు కాపీని గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు... ఈ ద్వారా హైదరాబాద్ నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదల వైద్య అవసరాల విషయంలో అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, స్థానిక శాసనసభ్యుడిగా తన దృష్టికి వచ్చే ప్రతి అనారోగ్య సమస్యపై తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.అలాగే వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేస్తూ, లక్షల రూపాయలు



ఖర్చయ్యే ప్రైవేట్ ఆసుపత్రుల చికిత్సలకు వెళ్లి అప్పుల పాలుకాకుండా, ప్రభుత్వ నిమ్స్ వంటి ఆసుపత్రుల్లో తాను అందించే గాజల ద్వారా ఉచితంగా మెరుగైన వైద్యం పొందాలని సూచించారు. ఈ సందర్భంగా బాధితురాలు మంచాల కమల గారి కుటుంబ సభ్యులు, ఆపద్కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ తమ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, యూత్ నాయకులు జట్టి యుగేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

---

### చేనేత పరిశ్రమ పరిరక్షణకు

# ప్రభుత్వంపై ఒత్తిడితేవాలి

## ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు వినతిపత్రం అందచేసినతెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులుతాటిపాములవెంకట్రాములు, పధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనరసయ్య

**పర్వతగిరి మార్చి 11 ( విజన్ ఆంధ్ర ) :**చేనేత పరిరక్షణ కార్మిక సమస్యలు పరిష్క రించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకు , శాసనమండలి సభ్యులు నెల్లి కంటి సత్యం కు తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులుతాటిపాముల వెంకట్రాములు,ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనరసయ్య బుధవారం హైదరాబాద్ మగ్దూం భవన్ లో కలిసి వినతిపత్రాలు అందజేశామని పత్రిక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యల్ని పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, శాసనసభ, శాసనమండలి సమావేశాలలో నేతన్నల కష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఒత్తిడి తెచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. చేనేత అభయ హస్తం కింద ప్రకటించిన పథకాలు అమలుకు నోచుకోలేదన్నారు. ప్రభుత్వ శాఖలకు అవసరమైన లివరి వస్త్రాలు ,బెడ్ షీట్స్, కార్పెట్స్ వగైరా చేనేత కార్మికులు ఉత్పత్తి చేసిన వాటిని సహకార సంఘాల ద్వారా తీసుకోవాలని నిర్ణయించిన ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని పక్కకు పెట్టి ప్రైవేట్ టెండర్ల ద్వారా తీసుకోవాలని ప్రయత్నించడం చేనేత కార్మికులకు మరణ శాసనం వంటిదన్నారు. చేనేత ఉత్పత్తులను యధావిధిగా టెస్కోద్వారా కొనుగోలు చేసి వారికి ఉపాధి కల్పించాలన్నారు .చేనేత కార్మికులు తాము చేసిన కూలి నుండి త్రిఫ్ట్ పండు జమ చేస్తే దానికి



రెండింతలు ప్రభుత్వం జమ చేయాల్సి యున్న డబ్బులను 9నెలలుగా బ్యాంకులో జమ చేయడం లేదన్నారు.చేనేత భరోసా కింద ప్రతి చేనేత కార్మికుడికి సంవత్సరానికి 18, 000, అనుబంధ కార్మికునికి 6000 చొప్పున రెండు విడతలుగా వారి ఖాతాలలో జమ చేస్తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు ఒక పైసా ఎవరికి వేయలేదన్నారు. చేనేత బీమా ఏ వయసు వారికైనా చనిపోతే 5 లక్షల రూపాయలు ఇస్తామని అమలు జరపడం లేదని,చేనేత రుణమాఫీ క్షేత్రస్థాయిలో అందరికీ ఇంకా పూర్తిగా అందలేదని, చేనేత సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ మాఫీ చేసి చేనేత కార్మికులకు పని కలిగించుటకు తిరిగి సహకార సంఘాలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని, సహకార సంఘాలకు ఎన్నికలు జరిగి 13ఏండ్లు అవుతున్న ఎన్నికలు నిర్వహించనందున సంఘాలు నిర్వీర్యం అయిపోతున్నాయన్నారు. వెంటనే సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించి టెస్కోకు పాలకమండలిని నియమించాలన్నారు. చేనేత కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలనే డిమాండ్స్ పై శాసనసభలో, శాసనమండలిలో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయవలసిందిగా వెంకట్రాములు, లక్ష్మి నరసయ్య విజ్ఞప్తి చేశారు. చేనేత సమస్యలు చట్టసభలలో ప్రస్తావించి ప్రభుత్వ పై ఒత్తిడి తెచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని సాంబశివరావు, సత్యం హామీ ఇచ్చినట్లు వారు తెలియజేశారు.

---

# మంత్రి కొండా సురేఖను కలిసిన ఎర్రబెల్లి స్వర్ణ దంపతులు

**వరంగల్ మార్చి11(విజన్ ఆంధ్ర) :** తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలిగా నియమితులైన ఎర్రబెల్లి స్వర్ణ--వరద రాజేశ్వర్ రావు మంత్రి కొండా సురేఖని మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ గారు ఆమెకు



హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, కొత్త బాధ్య తల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాం క్షించారు.అనంతరం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలిగా బాధ్యతలు స్వీకరించనున్న ప్రమాణ స్వీ కార కార్యక్రమానికి హాజరుకావలసిందిగా ఎర్రబెల్లి స్వర్ణ మంత్రి కొండా సురేఖ ని ఆహ్వానించారు.

## జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

-హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**హనుమకొండ,మార్చి11(విజన్ ఆంధ్ర) :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులు త్వరగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పురోగతిపై గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఎంపీడీవోలతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, ఇంకా ప్రారంభం కానీ ఇండ్ల నిర్మాణ పనులు, అదేవిధంగా కమలాపూర్, మరిపెల్లిగూడెం, న్యూ శాయంపేట లలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో మరింత వేగవంతం కావాలన్నారు. తుది దశకు చేరుకున్న పనులను 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో వాటిని పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరై ఇంకా ఇంటి పనులు ప్రారంభించని లబ్ధిదారులను ఇండ్ల నిర్మాణం చేపట్టి వేగవంతంగా పూర్తి చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆత్మకూర్, ఎల్కతుర్తి, ఐన వోలు మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక ను అందుబాటులో ఉంచుతూ సాండ్ బజార్ ను ఏర్పాటు చేయాలని మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పిడి సిద్ధార్థ నాయక్, డి ఈ రవీందర్, అధికారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.